TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 105 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | ఆదివారం, సెప్టెంబర్ 21 2025 | పేజీలు : 8 | వెల : రూ. 4 /-

MALKAJGIRI | VOLUME : 01 | ISSUE NO : 105 | CHIEF EDITOR : CHINNABABU | Sunday,September,21,2025 | PAGES : 8 | RS : 4 /-

## ఐదేళ్లలో కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,సెప్టెంబర్20:** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క మిగతా2లో...



# చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

## కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ

**హైదరాబాద్,సెప్టెంబర్20:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## విదేశాలపై ఆధారపడడమే

# పెద్ద తప్పు

**అదే మనకు అతిపెద్ద శత్రువు**

**విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం**

**ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**



**గాంధీనగర్, సెప్టెంబర్ 20:** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మిగతా2లో...

## దిగ్గజ సంస్థలకు

# శరాఘాతం

**ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ**




## యువత ఆకాంక్షలు విస్మరిస్తే

# తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక






# వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం మిగతా2లో...

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు
- 23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:**మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్‌ను భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి చేసిన సేవలను గుర్తించి మోహన్ లాల్‌ను దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే మిగతా2లో...

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్20:**రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు




# రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:**రాష్ట్రంలో 9 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం రద్దు చేసింది. రాష్ట్రంలో నమోదైన 9 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను(రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్‌డ్ పొలిటికల్ పార్టీ.. ఆర్‌యుపిపి) రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడంతో డీలిస్టింగ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పార్టీలన్నీ నమోదు అయినప్పటికీ గుర్తిం పు పొందలేదని, ప్రజాస్వామ్య ప్రతినిధుల చట్టం- 1951 ప్రకారం తప్పనిసరి నివేదికలు, లెక్కలు సమర్పించక పోవడంతో ఎన్నికల సంఘం వాటిని రద్దు చేసిందని సుదర్షన్ రెడ్డి వివరించారు. రద్దయిన పార్టీలు ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి,

మిగతా2లో...

# వీసా రుసం పెంపుతో తీవ్ర నష్టం

**అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం**

**తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం**

**కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు**



# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యాని ంచారు. హెచ్–1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు– ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించు కొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైం దని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# దిగ్గజ సంస్థలకు శరాఘాతం

**● ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ**

**వాషింగ్టన్, సెప్టెంబర్ 20:** హెచ్–1బీ వీసా కోసం కలలు కంటోన్న భారతీయుల నెత్తిన మరో బాంబు పేల్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హెచ్–1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ పరిణామం భారతీయులపై తీవ్ర ప్రభావమే చూపించనుంది. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు అత్యధికంగా హెచ్–1బీ వీసాల తోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అటు అగ్రరాజ్య కంపెనీలు కూడా ఈ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరం జూన్ 30 వరకు.. అమెరికా జారీ చేసిన మొత్తం హెచ్–1బీ వీసాల్లో అత్యధికంగా అమెజాన్ దక్కించుకుంది. ఇక, ఈ జాబితాలో భారత్‌కు చెందిన టీసీఎస్ రెండో స్థానంలో ఉంది. ఇన్ఫోసిస్, విప్రో, –టె–క్ మహీంద్రా వంటి భారతీయ సంస్థలు కూడా ఉన్నాయి. ఈ విధానంతో ఆయా కంపెనీలు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ఐటీ కంపెనీలకు ఒక ఛాలెంజ్ అని గ్లోబల్ ట్రీ– కెరియర్స్ డైరెక్టర్, విదేశీ విద్యారంగ నిపుణుడు ఆలపాటి శుభకర్ అన్నారు. చిన్న టెక్ కంపెనీలకు ఇది పెనుభారంగా మారనుందని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఈ విధానం లాభం చేకూరుస్తుందని అదే సమయంలో తక్కువ ప్రతిభ గల ఉద్యోగులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు.

# వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డు అందుకోనున్నారు. సెప్టెంబర్ 23న 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవంలో మోహన్ లాల్‌ను సైతం భారత ప్రభుత్వం దాదాసాహెబ్ పురస్కారంతో సత్కరించబోతోంది. ఇక నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా మలయాళ చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు మోహన్ లాల్. ఆయన గత ఏడాది 'బారోజ్' మూవీతో దర్శకుడిగా మారారు. దీనిని త్రీడీలో ఆయన తెరకెక్కిం చారు. 'ఎంపురాన్' లాంటి భారీ యాక్షన్ సినిమాలనే కాకుండా%ౌ% 'తుడరుమ్' లాంటి మీడియం బడ్జెట్ చిత్రంలోనూ ఆయన నటించారు. ఇటీవల విడుదలైన 'కన్నప్ప'లోనూ మోహన్ లాల్ అతిథి పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు. ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ 'వృషభ' దీపావళికి వివిధ భాషల్లో విడుదల కానుంది. అదేవిధంగా మోహన్‌లాల్ నటిస్తున్న పేట్రియాట్ మూవీ సెట్స్‌పై ఉండగా, 'దృశ్యం –3' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను జరుపుకుంటోంది. ఇక మోహన్‌లాల్ ఇప్పటివరకు 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. పలుసార్లు ఫిలింఫేర్ అవార్డులు, కేరళ రాష్ట్ర అవార్డులను ఆయన దక్కించుకున్నారు. సినీ రంగానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులను మోహన్‌లాల్‌కు అందజేసింది. ఇప్పుడు అత్యున్నత పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఆయనను ఎంపికచేశారు.

# వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

**హైదరాబాద్,సెప్టెంబర్20:** హెచ్–1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి–టె–న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ

# రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

భద్రాద్రి– కొత్తగూడెం జిల్లాలకు చెందినవే. వీటిలో నాలుగు పార్టీలు హైదరాబాద్‌కు, మరో నాలుగు మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాకు, ఒకటి భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాకు చెందినది. ఈ పార్టీలను రద్దు చేసినట్లుగా జిహెచ్‌ఎంసి కమిషనర్ హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారితోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించామని తెలిపారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కాపాడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రద్దయిన పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బిసి ఒబిసి పార్టీ, బిసి భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి. **10 పార్టీలకు నోటీసులు.. గుర్తింపు రద్దు హెచ్చరిక** రాష్ట్రంలో నమోదైన 10 గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు(ఆర్‌యుపిపి) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వాటి కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 10లోపు సమాధానం ఇవ్వకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. సెప్టెంబర్ 19న ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకే ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను నోటీసులు అందజేయాలని, జాతీయ–స్థానిక పత్రికలలో ప్రచురణతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు నిర్దిష్ట ఫార్మాట్‌లో సవివరమైన నివేదికలు తయారు చేసి, ఈ పార్టీలు కొనసాగించాలా లేదా గుర్తింపు రద్దు చేయాలా అన్న దానిపై స్పష్టమైన సిఫారసులు ఇవ్వాలని సిఇఒ ఆదేశించారు. **నోటీసులు అందుకున్న పార్టీలు** బహుజన రాష్ట్రమ్ సమితి (హైదరాబాద్),ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ (నారాయణపేట),జై మహా భారత్ పార్టీ (జోగులాంబ గద్వాల్),జై స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),మజ్లిస్ మార్కజ్– ఏ–సియాసీ పార్టీ (హైదరాబాద్),నవ ప్రజా రాజ్యం పార్టీ (ఆదిలాబాద్),న్యూ ఇండియా పార్టీ (పెద్దపల్లి),ప్రజా స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),శ్రమజీవి పార్టీ (మేడ్చల్–మల్కాజిగిరి),తెలంగాణ ఇంటి పార్టీ (నల్గొండ)

# ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు– చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ – ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ–న్లు, సోలార్ ప్లాంట్లు– ఏర్పాటు– చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్‌ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే**
**ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా**
**ఆల్మట్టిపై సింఎం పెదవి విప్పాల్సిందే**
**రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే**
**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



**/హైదరాబాద్,సెప్టెంబర్20:** సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు– రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా –ట్రిబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్‌ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమ వుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వ రు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

**ప్రభుత్వలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక**

**హైదరాబాద్,సెప్టెంబర్20:** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్–మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ–పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించిన ప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపో యిందో

# ఎలికట్ట అంబా భవాని మాతా నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

**ఎంపీ లు, డీకే అరుణమ్మ ను" ఈటెల రాజేందర్ ను కలిసి ఆహ్వానించిన బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**






**సమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్ 20:**దేవి నవరాత్రి ఉత్సవాలో బాగంగా ఎలికట్ట శ్రీ అంబా భవాని మాతా దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఆలయ చైర్మన్ మరియు పాలకవర్గం తో కలిసి బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ఎంపీ లు డీకే అరుణమ్మ కి " మరియు ఈటెల రాజేందర కి ఆహ్వాన పత్రికలు అందజేసి వారిని నవరాత్రి ఉత్సవాలలో తప్పకుండా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసినట్టు తెలియజేశారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

**గుగులోత్ అర్జున్ నాయక్ ప్రధానోపాధ్యాయులు**





**నమస్తే భారత్ :-మరిపెడ :**భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం పూలను పూజించే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నదని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.పాఠశాలలోఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని,సంస్కృతి సంప్రదాయాలను పూజించే రాష్ట్రం తెలంగాణది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు .జి.మంగిలాల్, లింగాల మహేష్ గౌడ్,బి.వెంకటేశ్వరరావు, సందీప్,కవిత,ఆదిలక్ష్మి,సారిక విద్యార్థి,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో విద్యార్థులు ,ఉపాధ్యాయురాలు అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తి ,శ్రద్ధలతో పూజలు చేశారు.బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ బొడ్డెమ్మలు వేశారు.తెలంగాణ జానపద గీతాలతో బతుకమ్మ చుట్టూ ఉర్రూతలూగుతూ నాట్యం చేశారు. బతుకమ్మ జిల్లా ప్రజలకు ఆయువా రోగ్యాలు,సుఖ సంతోషాలు ఇవ్వాలని,విద్యార్థులందరికీ చక్కగా చదువుకోవడానికి మార్గం చూపాలని బతుకమ్మకు ప్రార్థించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ సాయిలీల,పాఠశాల సభ్యులు రేఖ,ప్రిన్సిపాల్ బాలప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనా, హెచ్.నర్సింహా,సురేందర్ గౌడ్,సునీల్ రెడ్డి,రాహుల్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచవద్దని వినతి



**నారాయణపేట్ జిల్లా /నమస్తే భారత్::**కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి డ్యాం పెంచవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు మరియు సంబంధిత అధికారులు కర్ణాటక ప్రభుత్వానికి చెప్పాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఈ డ్యాం ఎత్తు 519 అడుగుల నుంచి 524 అడుగులు పెంచితే తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్,నల్గొండ,రంగారెడ్డి జిల్లాలు ఎడారులుగ మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న మక్తల్ - నారాయణ పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకానికి మరియు పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్లు రాక పడావు పడే ప్రమాదం ఉంది అని అన్నారు.మహారాష్ట్ర ప్రభుత్వం తో కలిసి సుప్రీంకోర్టులో గట్టి వాదనలు వినిపించి తెలంగాణ రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కర్ణాటక మంత్రిమండలిలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచాలని నిర్ణయించిన విషయముపై స్పందించి తెలంగాణ రైతులకు అండగా నిలిచి వారి అనుమానాలు తీర్చాలని అన్నారు.ఆల్మట్టి డ్యాం నిండిన తర్వాత జూరాల ప్రాజెక్టు నీళ్లు వస్తాయని అన్నారు.ఒకవేళ ఈ డ్యాం ఎత్తు పెంచితే జూరాల ప్రాజెక్టు కూడా నీళ్లు రావడం కష్టం అని అన్నారు.

# గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు




**నమస్తే భారత్ :-మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కేరళ మోడల్ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను ఒకచోట పేర్చి పాఠశాలలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు ఆడారు.విద్యార్థులు మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మను నిమజ్జనం చేశారు. బతుకమ్మ పాటలతో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా వారు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతి రూపం బతుకమ్మ పండుగ అని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడులను నిర్వహించడం జరి గిందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జరుపుల కాలు నాయక్, అఫ్జల్, ప్రిన్సిపల్ బెన్నిథామస్, జోసఫ్, సురేష్, సరూప్ జోసెఫ్, రమణారావు, శ్రవణ్, అప్సర్ హరిత,వసంత్.శ్రీలక్ష్మి, నాగయ్య,ఉమా,మినీ బెన్నీ,స్వప్న,మైథిలి,షాహిన్, సీమా, సన, సురేష్, మోహిన్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల పండుగలకు ఆర్టీసీ బస్సుల చార్జీలను పెంచడం సరైనది కాదు





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :**హిందూ పండుగలు, జాతరల సమయంలోనే ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి హిందూ ప్రయాణికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పేట డిపో మేనేజర్ లావణ్య కు శనివారం వినతిపత్రం అందించారు. అంతకుముందు డిపో ప్రధాన గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. హిందువుల పండుగల సమయం లో చాలామంది ప్రయాణికులు స్వస్థలాలకు వస్తుంటారని అలాంటి సమయం చూసి బస్సు చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు. డీజిల్ రేటు పెరగకున్న ఉద్దేశపూర్వకంగా హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా బస్సు చార్జీలను పెంచడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గతంలో రాఖీ పండుగకు కూడా ఉద్దేశపూర్వకంగా బస్సు చార్జీలో పెంచడం జరిగిందన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, రవి కుమార్ గౌడ్, ప్రవీణ్, వడ్ల శ్రావణ్, కృష్ణ, నరసింహ, చక్రి, శివకుమార్, రవి , శ్రీను, వెంకటేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో ఊరెళ్తున్నారా జరభద్రం అప్రమత్తంగా ఉండాలంటున్న జిల్లా ఎస్పీ

**-కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి.**
**-కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం.**
**-దసరా పండుగ సందర్బంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండగ దృష్ట్యా చోరీల నియంత్రణకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీలు నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్నాం. ముందస్తు దొంగతనాల నిర్మూలన కొరకు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. తల్లి తండ్రులు తమ పిల్లలని గమనిస్తూ ఉండాలి అని చెరువులు, బావులు , కుంటాల దగరకు వెళ్లకుండా చూసుకోవాలి.దసరాకి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి.ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా నారాయణపేట పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలనీ తెలిపారు.

# 23న భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీకి ఎన్నిక**
**సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**



**నమస్తే భారత్ :-మరిపెడ:**ఈనెల 23న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ.మహబూబాద్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఇటీవల కాలంలో నర్సింహుల పేట మండల కేంద్రంలో జరగగా,మరిపెడ మండల కేంద్రం నుండి జిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారిగా కొండ ఉప్పలయ్య ,మరో జిల్లా కార్యవర్గ సభ్యులుగా సురబోయిన బిక్షం ,పసుపులేటి యాదగిరి, దుండివీరన్న లను ఎన్నుకున్నారని, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అందకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం సరికాదని వారన్నారు. ఎన్నో సంవత్సరం నుంచి బిల్డింగ్ కార్మికులు మరణానికి సంబంధించిన ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని అలాగే సాధారణ మరణానికి సంబంధించిన ప్రమాద బీమా రెండు లక్షలకు పెంచాలని కొట్లాడుతున్న సందర్భంగా ప్రభుత్వం దానిని అమలు చేసి ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి వేల కోట్ల రూపాయలను ఆ సంస్థకు అప్పగించడం దారుణమైన విషయమని వారన్నారు. తక్షణమే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పి విషయాన్ని బిల్లింగ్ కార్మికులకు లేబర్ ఆఫీస్ నుండి వారికి నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 23 వ తారీఖున సమస్యల సాధనకై మహబూబాద్ జిల్లా కలెక్టరేటను ముట్టడి చేస్తామని వారు పిలిపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మండల నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

# బతుకు నేర్పేది బడి బతుకమ్మ,తెలుగు ఉపన్యాసకులు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**బతుకమ్మ అంటే బ్రతుకునిచ్చే అమ్మ అని అర్థం అందులో భాగంగానే బతకడానికి జీవితంలో ఉపయోగపడే బతుకు పాఠాలు నేర్పేది అమ్మ ఒడిలాంటిది బడి బతుకమ్మ అని తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.ప్రభుత్వం ఈనెల 21 నుంచి దసరా సెలవులను పాఠశాలలకు ప్రకటించడంతో శనివారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని,తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి,నాగరికత, సాంప్రదాయాలను ఉట్టి పడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని ప్రపంచ తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.బతుకు అంటే మహిళల%శీ%దరూ సంతోషంగా ప్రకృతిలో మమేకమై జరుపుకునే అద్భుతమైన పండుగని అన్నారు.బతుకమ్మ పండుగ వచ్చింది అంటే ఆడబిడ్డలకు ఎంతో సంతోషం కలుగుతుందని ,దుర్గమ్మ అంటే ఆడపడుచు అని అందుకే బతుకమ్మను ప్రతి ఒక్క ఇంటి ఆడపడుచుగా భావిస్తారన్నారు.రకరకాల పువ్వులు కానుగ పూలు,తంగేడు పూలు, బంతిపూలు,చేమంతి పూలు,జిల్లేడి పూలు,గడ్డి పూలు కలిపి బతుకమ్మను పేర్చి శిఖరం లేదా శిగ మీద గుమ్మడి పువ్వు నుండి పసుపు కుంకుమలతో అలంకరిస్తారన్నారు. బతుకమ్మతో ఈ పూల పండుగని ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుపెట్టి సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని విద్యార్థులకు వివరించారు.తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలను పాడి,కోలాటాలు ఆడి,నృత్యాలు చేసి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భీ%శీ%రెడ్డి,ఉపాధ్యాయులు సిద్రాం, రాధిక,ప్రభావతి, అరుణ,లక్ష్మీ,నర్మద తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ మాసం కార్యక్రమం



**నమస్తే భారత్ :-తొర్రూరు:**అంగన్వాడి కేంద్రాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏసిడిపిఓ జి విజయలక్ష్మి అన్నారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీలోని తొర్రూరు-3వ సెంటర్ లో లబ్ధిదారులకు, భగత్ సింగ్ నగర్ లో వివో మహిళలకు వంటలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి.దోహదపడుతుందని,చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల ఎదుగుదల మహిళల ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రమీల, సుకన్య, ఫిరోజా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే పరమావధి



**నమస్తే భారత్ :-తొర్రూరు:**జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పనిచేయాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్ కుమార్ అన్నారు.తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, హెచ్ఎం సుల్తానా లతో కలిసి విక్రమ్ కుమార్ మాట్లాడారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అరుణ్ , రాధిక, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ డెమోక్రసీ పార్టీతోనే ప్రజలకు న్యాయం



**నమస్తే భారత్ :-తొర్రూరు:**న్యూ డెమోక్రసీ పార్టీ తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో న్యూ డెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. న్యూ డెమోక్రసీ (అశోక్ వర్గం) కు చెందిన ముఖ్య నాయకులు జాటోతు బిక్షపతి, వల్లపు శ్రీకాంత్ , వల్లపు సాయిలు, లింగాల నరసింహ చారి, సాదు రాము తదితరులు న్యూ డెమోక్రసీ (పెద్ద చంద్రన్న వర్గం) పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ. పెద్ద చంద్రన్న నాయకత్వంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాస్వామిక బద్ధంగా ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. అశోక్ వర్గం ఒంటెద్దు పోకడలతో, ఆర్థికారాచకాలతో భ్రష్టు పట్టిందన్నారు. అశోక్ వర్గం వ్యతిరేక చర్యలను నిరసిస్తూ పలువురు ముఖ్య నాయకులు పెద్ద చంద్రన్న న్యూ డెమోక్రసీ పార్టీలో చేరడం ఆహ్వానించదగిందన్నారు. పోరాటాలకు తిలోదకాలచ్చి ధనార్జనే ధ్యేయంగా పలు విప్లవ పార్టీలు పని చేయడం దురదృష్టకరమన్నారు. అశోక్ వర్గం విచ్ఛిన్నకర చర్యలను ప్రజాస్వామికవాదులు వ్యతిరేకిస్తున్నారన్నారు. విప్లవమే అజేయమని, విప్లవ పంథాలో ప్రజలను తీసుకువెళ్లేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు పెద్ద చంద్రన్న న్యూడెమోక్రసీ పార్టీ ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు దొంతోజు ఉపేందర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నమస్తే భారత్:-పెద్దవంగర :**మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఐసిడిఎస్ తొర్రూర్ ప్రాజెక్ట్ పెద్దవంగర సెక్టర్ పరిధిలో ఉప్పరగూడెం రెండవ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి ఆడి పడి సందడి చేశారు. మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో దుంపల్ల రమాదేవి అంగన్వాడి టీచర్ అంగన్వాడి ఆయా మచ్చ సులోచన ఉపాధ్యాయులు శ్రీనివాస్ .రమేష్, జిలకర సుకన్య. ప్రియాంక. జిలకర. రవళి. విద్య. రిత్విక. జిలకర మనస్వి. సర్విక. తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యం లో మరిపెడ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు వివిధ రకాలైనటమీ పూలను సేకరించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఘనంగా వేడుకలు చేశారు. చివరగా బతుకమ్మల ను సాగనంపడానికి ఏర్పాటుచేసిన నీటిలో వదలడం జరిగింది. ఇలాగ సహజమైనటువంటి పూలతో నీరు సుభ్రమై, ఆరోగ్యాన్ని ఇస్తుందని, సహజమైన రంగులతో, పుష్పాలతోనే బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్దనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ, భువనేశ్వరి, శంకర్, సుజాత మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



**మరిపెడ:- నమస్తే భరత్:**మహబూబాబాద్ జిల్లా ప్రజలకు తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా ,రాహుల్ గాంధీ విచార్ మంచ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు విసారపు శ్రీపాల్ రెడ్డి, మరిపెడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సంప్రదాయాల్లో ప్రత్యేకతను చాటుకుందన్నారు. తరతరాలుగా మహిళల సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణమైన ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక సాంస్కృతిక వేదికగా నిలిచిందని వారు గుర్తుచేశారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల వేడుకల్లో పల్లెలు, పట్టణాలు బేధం లేకుండా మహిళలు,పిల్లలతో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక సందడి నెలకొల్పుతారని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక గర్వకారణమైన బతుకమ్మ పండుగ మీ అందరికీ ఆనందాన్ని నింపాలని . ఆకాంక్షిస్తున్నాం అని రాహుల్ గాంధీ విచార్ మంచ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు విసారపు శ్రీపాల్ రెడ్డి, మరిపెడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి తెలిపారు.

## 25 కేజీల వేయి రూపాయలు ఆర్థిక సహాయం చేసిన


### మరిపెడ మండల కుమ్మర సంఘం



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాద్ జిల్లా. మరిపెడ. మండలం తాళ్లఉకల్ గ్రామంలో మరణించిన మలికంటి రాజయ్య కుటుంబానికి మరిపెడ మండల కుమ్మర సంఘం తరఫున ఆర్థిక సాయంగా 25 కేజీల బియ్యం1000 వెయ్యి రూపాయ లను వారి కుటుంబానికి వితరణ చేసినారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు అలువాల ఉపేందర్ ప్రజాపతి గౌరవ సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య కోశాధికారి పాల బిందెల సోమయ్య అసోసియేట్ అధ్యక్షుడు బొమ్మనపల్లి రమేష్ మండల బాధ్యుడు కుదురుపాక సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా షాద్ నగర్ లో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం










**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్20:** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని, భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో పక్ష సేవా కార్యక్రమాల భాగంగా "స్వస్త్ నారీ - సశక్త్ పరివార్" హెల్త్ క్యాంపు షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించ బడింది. ఈ క్యాంపులో అనేక మంది పట్టణ ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. అదేవిధంగా షాద్ నగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రవీణ, బాస సుధామధురి ఆధ్వర్యంలో బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే దేపల్లి అశోక్ గౌడ్, అమడాపురం నరసింహ గౌడ్, ప్యాట అశోక్, మాల్చాలం మురళి, మఠం ఋషికేశ్, హరిభూషణ్ పటేల్, లక్ష్మీకాంత్ రెడ్డి, జంబుల నర్సిములు, మాల్చాలం రాము, అడ్వకేట్ శ్యాంసుందర్, కాసోజు శివ, పద్మ కృష్ణ, రంగన్న గౌడ్ మరియు పలువురు నాయకులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీలో 75 మంది విద్యార్థులు పాల్గొని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ విభాగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఆపరేషన్ సింధూరం, స్వచ్ఛ భారత్, వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన చిత్రాలు రూపొందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మనళిని మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక అవగాహన పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి పాల్గొన్న విద్యార్థి ఉత్సాహపరచబడే విధంగా బహుమతులు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహిళా మోర్చాకు మరియు ఉపాధ్యాయ బృందానికి స్థానిక నాయకులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం.

## షాద్ నగర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు






**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్20:**శనివారం షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రానున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కళాశాల సాంస్కృతిక శాఖ, వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ (డబ్ల్యూ.ఇ.సి.)ల సంయుక్త ఆధ్వర్యంలో 'బతుకమ్మ పండుగ'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముందు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.కమల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో ప్రకృతి దేవతను ఆరాధించే తెలంగాణ సంస్కృతిలో భాగమైన ఈ పండుగ ప్రపంచంలోనే అరుదైన పూల పండుగగా అభివర్ణించారు. సాంస్కృతిక శాఖ కన్వీనర్ డా.ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రకృతిలో కొత్త ఋతువుకు స్వాగతం పలకడంలో భాగంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటామని, ఇది తెలంగాణ సంస్కృతిలో ముఖ్య భాగమైనదని వివరించారు. డబ్ల్యూ.ఇ.సి. కన్వీనర్ జి.విజయ జ్యోతి సూచనల మేరకు కళాశాల అన్ని తరగతుల నుండి పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు, అకడమిక్ కోఆర్డినేటర్ డా.సి.శాంతి,ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డి.దేవయ్య, అధ్యాపకులు డా.జయ కాగడ, పి.సత్యనారాయణ, అనురాధ, యాదయ్య, కె.కృష్ణవేణి, సుష్మిత, అరుణ, చామంతి, వి.సందీప్ , ఎస్.మురళి, ఫిజికల్ డైరెక్టర్ డా.ఎస్.నదీరా బేగంలతో పాటు అందరు అధ్యాపకులు, విద్యార్థులు మిక్కిలి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటీవల స్థానిక ఎం.ఎల్.ఏ. నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో షాద్ నగర్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుపొందిన సందర్భంగా అధ్యాపకులు వారికి అభినందనలు తెలిపారు. కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

## మహబూబాబాద్ జిల్లాను విజేతగా నిలపాలి

### క్రీడలతో మీ. భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి సిహెచ్ శ్రీనివాస్ టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు



**నమస్తే భారత్ :-మహబూబాబాద్ :**ప్రతి ఒక్కరి జీవితానికి ఖచ్చితంగా ఒక లక్ష్యం ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆ..లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం పట్టుదలతో శ్రమించాలని, అప్పుడు ఫలితం ఖచ్చితంగా వస్తుందని, మీరూ. మహబూబాబాద్ జిల్లాను విజేతగా నిలిపేందుకు అదే పట్టుదలతో ప్రయత్నించాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు. మహబూబాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాలుర, బాలికల కబడ్డీ జట్ల కోచింగ్ క్యాంప్ కురవి మండలకేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ మైదానంలో జరుగుతోంది. శిక్షణాశిబిరాన్ని సీనియర్ జర్నలిస్ట్ ఆమెడ శ్రీధర్ తో కలిసి సిహెచ్ శ్రీనివాస్ సందర్శించి, జిల్లా జట్టుకు ఎంపికయిన బాల, బాలికల పరిచయ కార్యక్రమంలో .పాల్గొన్నారు. ఈ.సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది ఎంపిక పోటీలకు హాజరైతే, వారందరిలోంచి కేవలం ఇరవైమంది బాలురు, ఇరవైమంది బాలికలు మాత్రమే జిల్లా జట్టుకు ఎంపికయ్యారంటే మీలో విశేషమైన ప్రతిభ ఉందన్నారు. మీరు కోచింగ్ క్యాంప్ తో మరిన్ని క్రీడామెలుకువలు నేర్చుకుని మహబూబాబాద్ జిల్లా ను రాష్ట్రస్థాయి పోటీలలో విజేతగా నిలపడంతోపాటు, మీ.భవిష్యత్తుకు కూడా బంగారుబాటలు వేసుకోవాలని సిహెచ్ శ్రీనివాస్ ఆశీస్సులు అందజేసారు. కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు, కోచ్ లు చాంప్లానాయక్, నూకల అన్వేష్, అఖిల్ లకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ దన్యవాదాలు తెలిపారు. కురవి మండలకేంద్రంలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించే విధంగా ప్రణాళిక చేయాలని, క్రీడానిర్వాహణలో తమవంతు సహకారం తప్పనిసరిగా ఉంటుందని. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అసోసియేషన్ బాధ్యులకు .తెలిపారు. ఈ.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆమెడ శ్రీధర్, సీనియర్ వ్యాయామఉపాధ్యాయులు చాంప్లానాయక్, కోచ్ లు నూకల అన్వేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇండియన్ హైట్స్ లో బతుకమ్మ సంబరాలు







**నమస్తే భరత్ షాద్ నగర్,సెప్టెంబర్ 20:**సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఇండియన్ హైట్స్ పాఠశాలలో ఘనంగా జరిపారు. చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగు రంగుల దుస్తులు ధరించిన విద్యార్థులు పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థినులు సాంప్రదాయ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ చుట్టూ తిరిగారు. పూల పరిమళాలతో నిండిన ఆవరణలో ఆనందోత్సాహాలు ఉరకలెత్తాయి. చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని మాట్లాడుతూ... పాఠశాల అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, మన సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక విలువలను పిల్లల్లో నాటే ప్రేరణ స్థలంగా ఉండాలి. విద్యతో పాటు సంస్కృతిని కూడా పిల్లలకు పరిచయం చేయడం ద్వారా వారిలో సమాజంపై అవగాహన. పెంపొందుతుందన్నారు. బతుకమ్మవేడుకలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ ఆటలు,పాటలు ప్రదర్శించారు .అనంతరం ఉత్తమంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ సతీమణి ద్రాక్షాయిని బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. సంప్రదాయాల పరిరక్షణలో పాఠశాలల పాత్ర ఎంతో ముఖ్యమని ఉపాధ్యాయులు అన్నారు. పల్లెల గుండెల్లో పుట్టిన బతుకమ్మ పండుగను పట్టణంలోనూ, పాఠశాలలోనూ ఘనంగా జరపడం ద్వారా విద్యార్థులు సంస్కృతికి అద్దం పట్టారని తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మహేష్, విశ్వేశ్వర, జగదీశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మ జాతర 2026 పై రెండవ రౌండ్ టేబుల్ సమావేశం

## విజయవంతం చేయండి సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్



**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2026 విజయవంతం మరియు మేడారం జాతర పరిసరా గ్రామలు మేడారం, ఉరటం, కన్నెపల్లి, కల్వపల్లి, నార్లపూర్, పడిగాపూర్, బయ్యక్కపేట, వెంగళపుర్ గ్రామల అభివృద్ధి పై సమావేశం లో చర్చ ఉంటుంది అదేవిధంగా జాతర సమయం లో ఆదివాసీ ప్రజా సంఘాల పాత్ర పై చర్చ కొనసాగుతుంది, పీసా చట్టం అమలు, జాతర అబివృద్ధి కోరకు జరిగే భూసేకరణ, రోడ్డు విస్తార పై రైతుల పంట పొలాలు నష్టం పై, పూజారుల సమస్యల కూడా రౌండ్ టేబుల్ సమావేశం లొ చర్చ చేయడం జరిగింది అని రౌండ్ టేబుల్ సమావేశం అధ్యక్షులు పూజారి సిద్ధబోయిన సురేందర్ గారు అన్నారు రేపటి రెండవ రౌండ్ టేబుల్ సమావేశం కి ఆరు గ్రామ పంచాయతీ ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యార్థి, ఉద్యోగ మేధావులు హాజరైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరడం జరుగుతుంది మేడారం గ్రామం, సమ్మక్క భవన్ లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుంది అన్నారు సిద్దబోయిన సురేందర్ సమ్మక్క పూజారి

# రైతులకు అండగా నిలవాలన్నదే సీఎం చంద్రబాబు ఉద్దేశం




**కర్నూలు:** ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 చొప్పున నగదు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి టి.జి. భరత్ సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉల్లి రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు మొదటి నుంచే సమీక్షిస్తూ తగిన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అధిక వర్షాలు, ధరల పతనం కారణంగా నష్టపోతున్న రైతులకు ఇది ఊరటనిచ్చే విషయం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఎప్పుడూ ముందుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు అండగా నిలవాలన్నదే సీఎం ఉద్దేశమని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏ రైతుకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు. ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులకు కన్నీళ్లు ఆగడం లేదు. కూలి, రవాణా ఖర్చులు పెనుభారంగా మారాయి. ఉల్లి పంట కోసి మార్కెట్‌కు తరలిద్దామంటే గిట్టుబాటు కావడం లేదని కొందరు రైతులు పొలంలోనే వదిలేస్తున్నారు. మరికొందరు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాకు రూ.1,200 అయినా చేతికి వస్తుందన్న ఆశతో పంటను యార్డు వరకు తీసుకెళ్తున్నారు. అయినా అక్కడ నిల్వ చేసేందుకు చోటు లేదు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలోకి వెళ్లిపోయారు. వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఈ తరుణంలో ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 చొప్పున నగదు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఉల్లి రైతుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. జై తెలుగు దేశం.. జై చంద్రబాబు అంటూ.. హర్షధ్వానాలు చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగిసిన సిట్ సోదాలు
# కీలక డాక్యుమెంట్లు స్వాధీనం



**అమరావతి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్‌లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. హార్డ్ డిస్క్‌లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు. ఈ సోదాల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని సిట్ అధికారులు తెలిపారు. మద్యం ముడుపులను విదేశాలకు తరలించేందుకు కంపెనీలను వాడుకున్నట్లు గుర్తించారు. ఈ సోదాలతో మరికొన్ని ఆధారాలు సేకరించినట్లు చెప్పారు. ఇటీవలే పలు కంపెనీల నుంచి డైరెక్టర్‌గా వైఎస్ అనిల్ రెడ్డి వైదొలిగినట్లు వెల్లడించారు. డైరెక్టర్‌గా అనిల్ రెడ్డి వైదొలగడానికి కారణాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. కాగా, లిక్కర్ స్కామ్‌లో జగన్‌కు అత్యంత సన్నిహితులు, ఆయన ఆర్థిక వ్యవహారాలన్నీ చక్కబెట్టేవారి పేర్లు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపై కూడా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది. ఈ కేసు ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ మేరకు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన కంపెనీలు, ఇళ్లల్లో సిట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆయనకు చెందిన 8 కంపెనీలు, రెండు ఇళ్లల్లో ఏక కాలంలో సోదాలు చేసినట్లు చెప్పారు. చెన్నై, హైదరాబాద్‌లో ఏక కాలంలో సోదాలు కొనసాగినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. సోదాలు ముగిసినట్లు అధికారులు వెల్లడించారు.

# గత వైసీపీ పాలకులు జీజీహెచ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు



**గుంటూరు:** గత వైసీపీ పాలనలో జీజీహెచ్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. నగరంలో ఏ రోడ్లు చూసిన గుంతలుగా ఉండేదని విమర్శించారు. ఎక్కడ చూసినా.. ఏదో ఒక సమస్య ఉన్న నగరాన్ని ఏడాది క్రితం తమకు అప్పగించారని తెలిపారు. నగరంలో ఉన్న సమస్యలు పరిష్కరించాడనికి ఏడాది సమయం పట్టిందని పేర్కొన్నారు. ఈ మేరకు (శనివారం) ఆయన మీడియా తో మాట్లాడారు..గుంటూరు నగరం అభివృద్ధికి పంచ సూత్రాలు పెట్టుకొని పాలన అందిస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని తెలిపారు. జీజీహెచ్‌లో 8 లిఫ్టులు ఉంటే 5 పని చేసేవికావని గుర్తు చేశారు. గత వైసీపీ హాయాంలో సమయానికి వైద్యులు అందుబాటులో ఉండే వారు కాదని మండిపడ్డారు. సిటీ స్కాన్‌లు పని చేసేవి కావు, రక్త పరీక్షలు బయటకు రాసేవారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జీజీహెచ్‌లో మెరుగైన సేవలు అందిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.గత వైసీపీ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని పెమ్మసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాలలపై వైసీపీ చేస్తున్న విష ప్రచారంపై మండిపడ్డారు. దీన స్థితులో ఉన్న కళాశాలలు, ఆస్పత్రులను పట్టించుకోని మాజీ సీఎం జగన్... 17 మెడికల్ కళాశాలలు కట్టించాడంటే నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆరోపించారు. ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేయడం, మభ్య పెట్టడం జగన్‌కు పరిపాటే అని విమర్శించారు. మెడికల్ కళాశాలలు అంటే నాలుగు గోడలు కట్టి వదిలేయడం కాదు. ఒక్కో కాలేజీ నిర్మించాలంటే కనీసం రూ.500 కోట్లు కావాలి. వాటికి జగన్ ప్రభుత్వంలో ఎంత నిధులు కేటాయించారో చెప్పాలని పెమ్మసాని డిమాండ్ చేవారు.

# ఆ సీట్లు అమ్ముకున్నది మీరా మేమా. జగన్‌పై నజీర్ మండిపాటు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 20:** ప్రజాస్వామ్యాన్ని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కూని చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలపై వైసీపీ వాళ్ళు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు 28 మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. గడిచిన ఐదేళ్ళ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నది శుద్ధ అబద్ధమని స్పష్టం చేశారు. వారి హయాంలో తీసుకు వచ్చినవి 5 మెడికల్ కాలేజీలు మాత్రమే అని... అవి కూడా 30 శాతం మాత్రమే నిర్మాణం చేపట్టారని వెల్లడించారు. వాటిలో ఎటువంటి టీచింగ్ కానీ, నాన్ టీచింగ్ కానీ కనీస సౌకర్యాలు కల్పించ లేదని వ్యాఖ్యలు చేశారు.ఏ ఏ జీవోల ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారో ప్రజలకు తెలియచేయాలని డిమాండ్ చేశారు. మెరిట్ విద్యార్థులు 15000 రూపాయల కట్టి చదువుకునే మెడికల్ సీట్లను లక్షలలో అమ్ముకున్నది జగన్ అంటూ నజీర్ ఫైర్ అయ్యారు. మెడికల్ సీట్లు అమ్ముకున్నది.. మీరా మేమా జగన్ అంటూ ప్రశ్నించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కొన్ని వేల మందిని ఆదుకుంటున్నది టీడీపీ పార్టీ అని వెల్లడించారు. 'నీ పేరు మీద ఒక్క ట్రస్ట్ అయినా ఉందా.. ఒకరికి అయినా నీ జీవితంలో సహాయపడ్డావా... వైద్య వృత్తి వ్యవస్థనే నాశనం చేశావ్. వాస్తవాలు తెలుసు కుని మాట్లాడు.. నీకు, నీ నాయకత్వానికి సబ్జెక్ట్ లేదు' అంటూ ఫైర్ అయ్యారు. పేదల పక్షపాతి చంద్రబాబు అని స్పష్టం చేశారు. పేద మెడికల్ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసింది జగన్ అని.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అమ్మేసినవాడు మాజీ సీఎం జగన్ అంటూ మహమ్మద్ నజీర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# పీపీపీ విధానంపై చర్చకు రా
# జగన్‌కు మంత్రి సత్యకుమార్ స్ట్రాంగ్ సవాల్




**అమరావతి, సెప్టెంబరు 20 :** పీపీపీ విధానంపై చర్చకు రావాలనే తన ప్రతిపాదనకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంతవరకూ ఎందుకు స్పందించలేదని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని అహర్నిశలూ అనేక వ్యయప్రయాసలకు పాటుపడుతున్న జగన్ ఇకనైనా చర్చకు రావాలని ఛాలెంజ్ చేశారు. అందరినీ కొంతకాలం జగన్ మోసగించొచ్చు కానీ పూర్తి కాలం మోసగించలేరని మండిపడ్డారు. (శనివారం) అమరావతి వేదికగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారుపీపీపీ విధానంలో కొన్ని వైద్య కళాశాలల అభివృద్ధి, నిర్వహణపై తన వాదనకు వైసీపీలోనే మద్దతు లేదని జగన్ గ్రహించినందుకు అభినందనలు చెబుతున్నట్లు తెలిపారు. జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నిన్న (శుక్రవారం) చేపట్టిన నిరసన కార్యక్రమాల వైఫల్యం ద్వారా ఈ మేరకు ఆయనకు జ్ఞానోదయం కలగడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. తన పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డి వాదనను సమర్ధించకపోవడంతో నిరసన కార్యక్రమం నీరసించిపోయిందని విమర్శించారు మంత్రి సత్యకుమార్ యాదవ్.పులివెందులలోనూ జగన్ రెడ్డి ఆశించిన మేరకు మద్దతు లేకపోవడం ఆయన వాదనలోని డొల్లతనాన్ని బహిర్గతం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో వార్షిక ఫీజును రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా పెంచి రాజకీయ దురుద్దేశంతో నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ మేరకు ఆయనకు జ్ఞానోదయం కలగడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. మంత్రి పెమ్మసాని తెలిపారు. జీజీహెచ్‌లో 8 లిఫ్టులు ఉంటే 5 పని చేసేవికావని గుర్తు చేశారు. గత వైసీపీ హాయాంలో సమయానికి వైద్యులు అందుబాటులో ఉండే వారు కాదని మండిపడ్డారు. సిటీ స్కాన్‌లు పని చేసేవి కావు, రక్త పరీక్షలు బయటకు రాసేవారని విమర్శించారు. కూటమి తన పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డి వాదనను సమర్ధించకపోవడంతో నిరసన కార్యక్రమం నీరసించిపోయిందని విమర్శించారు మంత్రి సత్యకుమార్ యాదవ్.పులివెందులలోనూ జగన్ రెడ్డి ఆశించిన మేరకు ఇలాంటి చర్యలు జగన్ ద్వంద ప్రమాణా లకు అద్దం పడుతున్నారని ఆగ్రహించారు. జగన్ ఆలోచనలు ఏపీ ప్రజలు అర్థం చేసుకోవడంతో వారి నిరసన కార్యక్రమం ఫ్లాప్ అయ్యిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ యువ నాయకుడు జెట్ట మహేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ,నియోజకవర్గం ప్రజలు అభిమానులు, కార్యకర్తలు**





**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్20:**మంచి మనసున్న వ్యక్తి పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన వ్యక్తి గ్రామ యువకుల అభిమాని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, రాజకీయాలలో స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న డైనమిక్ కాంగ్రెస్ యువ నాయకుడు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వీరాభిమణి, పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న నందిగామ మండలనికి చెందిన యువ నాయకులు మోత్కుల గూడ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులు జెట్ట మహేందర్ కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు.మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ నందిగామ మండలం నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

# జెట్ట మహేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నిండు నూరేళ్లు వర్ధిల్లాలి... మరిన్ని సామాజిక సేవలు అందించాలి.**



**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్20:** కాంగ్రెస్ యువ నేత అందరి ఆత్మీయ నేస్తం జెట్ట మహేందర్ కు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించారు. సామాజిక బాధ్యత మరిన్ని సేవలు అందించేందుకు యువత ముందుకు రావాలన్నారు. జన్మదిన శుభాకాంక్షలు సేవా కార్యక్రమాల్లో చేపట్టాలని సూచించారు.

# మేడారం లో కాలేజీ ఏర్పాటు చేయాలి

**యూత్ జేపీసీ ములుగు జిల్లా కో కన్వినర్ సొలం రాంబాబు డిమాండ్**



**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి):**ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర పరిసర ఊరట్టం గ్రామం లో కాలేజీ ఏర్పాటు చేయాలి అని యూత్ జేఏసీ ములుగు జిల్లా కో కన్వీనర్ సొలం రాంబాబు డిమాండ్ చేసాడు మేడారం చుట్టూ ప్రక్కల 18 గ్రామాలలో ఇంటర్మీడియట్ కాలేజీ లేకపోవడం వలన ఇక్కడ పేదవాళ్ళు చదువు కు దూరం అవుతున్నారు అని మేడారం ప్రాంతం ప్రత్యేక మండలం అయితే కాలేజీ కచ్చితంగా వస్తుంది కానీ మండలం ఏర్పాటు అయ్యే లోపు కాలేజీ ఏర్పాటు చేయాలి అని గతం లో ప్రజాప్రతినిధులు గా పని చేసిన వాళ్ళు అసలు పట్టించుకోలేదు అని ఇకనైనా చదువుకున్న వాళ్ళ కు మేడారం ప్రాంతం వారికే జడ్పీటీసీ ఎన్నికల లో ఓట్లు వేయాలి అని ప్రజలను కోరారు

# మా ప్రాంతం పరిశ్రమలకు అనుకూలం

**పుట్టపర్తి(అనంతపురం):** పరిశ్రమల ఏర్పాటుకు శ్రీసత్యసాయి జిల్లా అనుకూలమైన ప్రాంతమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు. సభలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి పుష్కలంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కప్పలబండ ఇండస్ట్రియల్ పార్కులో ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారు? ఎంతమందికి అనుమతులు ఇచ్చారు? ఎంత భూమి మిగిలి ఉందో సంబంధితశాఖామంత్రి తెలపాలని ఎమ్మెల్యే కోరారు.పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు మహిళలకు ఎలాంటి రాయితీలు కల్పించే అవకాశం ఉందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 2008-2009లో అమడగూరు ప్రాంతంలో రూ.లక్ష కోట్లతో 60 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా సైన్సుసిటీ ఏర్పాటు చేస్తామని 402 ఎకరాలు భూమిని అప్పటి ప్రభుత్వం సేకరించిందన్నారు.ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఈప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, పరిశ్రమలశాఖామంత్రిని ఎమ్మెల్యే కోరారు. జిల్లా బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటంతో పాటు భూముల లభ్యత, ధర చౌకగా ఉన్నట్లు వివరించారు. ఇన్ని అనుకూలతలు ఉన్న శ్రీసత్యసాయి జిల్లాలో పరిశ్రమలు ఏమైనా స్థాపించే అవకాశాలుఉన్నాయా అని సంబంధిత మంత్రిని ప్రశ్నించారు.

# అక్టోబరు 2న రాష్ట్ర వ్యాప్తంగా ఖాదీ సంత

**విశాఖపట్నం:**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేది వరకు నగరంలో సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సేవా పక్షోత్సవాలలో భాగంగా.. ప్రధాని పేరు మీద వివిధ కార్యక్రమాలను బీజేపీ నాయకులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో(శనివా రం) బీజేపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.ప్రధాని నరేంద్ర మోదీ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు మాధవ్ తెలిపారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. యువత, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేశారని పేర్కొన్నారు. బ్లడ్ డొనేషన్ చేసిన వారికి మాధవ్ అభినందనలు తెలిపారు.అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఖాదీ సంతను నిర్వహి స్తున్నట్లు మాధవ్ తెలిపారు. ఖాదీ సంత ద్వారా స్వదేశీ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికులను, వృత్తులను కాపాడుకోవాలన్నారు. ఖాదీ సంత ద్వారా గాంధీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళతామని ఉద్ఘాటించారు. ఖాదీ వస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ఘనత మహాత్మా గాంధీదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించా లన్నదే గాంధీ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో గ్రామ స్వరాజ్యమే నినాదం కావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

# చలో మెడికల్ కాలేజ్ పోలీసుల వైఖరి

**కృష్ణా జిల్లా,సెప్టెంబర్ 20:** వైసీపీ చేపట్టిన చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో పోలీసుల వైఖరి పట్ల మాజీ మంత్రి పేర్నినాని స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ చర్యలు స్వాగతిస్తున్నామన్నారు. రూల్ మైండ్‌తో విధులు నిర్వహిస్తున్న ఎస్పీ అందరి విషయంలో ఒకేలా చట్టాన్ని అమలు అయ్యేలా చూడాలని అన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎక్కడా లేని విధంగా 400 మందిపై కేసు నమోదు చేయడం.. ఆ కేసులో 10 సంవత్సరాల శిక్షకు సంబంధించిన సెక్షన్ కూడా వేసి బెయిల్ రాకుండా మీరు చేసే ప్రయత్నం ఎక్కడా చూడలేదని విమర్శించారు. లోపలికి పంపితే గర్వంగా వెళ్తామని తామేమీ హత్యలు చేసి వెళ్లడంలేదన్నారు.

# హరీష్ రావుపై అందుకే కోపం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20:** కల్వకుంట్ల కవిత మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు టార్గెట్‌గా మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే భారీ అవినీతి జరిగిందని ఆరోపించారామె. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆమె.. ఇరిగేషన్ శాఖ విషయంలో 2016లోనే కేటీఆర్‌ను అలర్ట్ చేశానని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్ దేనని హరీష్ రావు.. పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారని కవిత తెలిపారు. హరీష్ రావుపై కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తప్ప మరే విషయంలోనూ తనకు కోపం లేదన్నారు కవిత.ఇక పార్టీ బహిష్కరణ, కొత్త పార్టీ స్థాపన వంటి అంశాలపైనా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ పెట్టాలా? లేదా? అనే దానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారని గుర్తు చేసిన కవిత.. ప్రస్తుతం తాను కూడా అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని తానేనని కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన తనకు అస్సలు లేదన్నారు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనకు ఫోన్ చేయలేదని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఎవరినీ అప్రోచ్ కాలేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పదే పదే తన పేరును ఎందుకు తీసుకొంటున్నారో తెలియదన్నారు. ముఖ్యమంత్రి రేవంతే కాంగ్రెస్ నుంచి బయటకు పోతున్నాడేమో అని సెటైర్లు వేశారు కవిత. ఒక వర్గం కోసం కాదు.. ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నట్లు కవిత తెలిపారు. బీసీ ఇష్యూ తన మనస్సుకు దగ్గరగా అనిపించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను ఫ్రీ బర్డ్ అని.. తన ద్వారాలు తెరిచే ఉన్నాయన్నారు. చాలామంది తనను వచ్చి కలుస్తున్నట్లు కవిత తెలిపారు. తనతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్ట్ చాలా పెద్దదే ఉందన్నారు కల్వకుంట్ల కవిత.

# ముగిసిన విచారణ గాదరి కిషోర్ ఏమన్నారంటే



**హైదరాబాద్, సెప్టెంబర్ 20:** జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ విచారణ ముగిసింది. ఎంపీ సీఎం సీఎం రమేష్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే (శనివారం) పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. దాదాపు 30 నిమిషాల పాటు గాదరిని విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు పోలీసులు. విచారణ అనంతరం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మీడియాతో మాట్లాడుతూ... తమ నాయకుడు కేటీఆర్‌పై వ్యాఖ్యలు చేస్తే వాటిని ఖండిస్తూ మాట్లాడినట్లు తెలిపారు. తనపై కుట్ర పూరీతంగా కేసు నమోదు చేశారని.. తాను అనని వాఖ్యలను చిత్రీకరించారని అన్నారు.'సీఎం రమేష్ టీడీపీ ఎంపీనా, బీజేపీ ఎంపీనా అర్థం కావడం లేదంటూ.. వారి ఎంపీనే మాట్లాడుతు న్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడం. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తాం. సీఎం రమేష్ నీకు రాజకీయాలు ఎందుకు.. నీ దందా నీవు చేసుకో.. కేటీఆర్‌పై సీఎం రమేష్ వ్యక్తిగత దూషణలు చేశారు. చట్టాలను గౌరవించి ఈరోజు విచారణకు హాజరయ్యాను. పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాను' అంటూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పేర్కొన్నారు. కాగా.. గాదరి కిషోర్ పై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గతంలో కేటీఆర్‌పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని గాదరి కిషోర్‌పై ఎంపీ ఫిర్యాదు చేశారు. తనను దూషిస్తూ కిషోర్ మాట్లాడారని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సీఎం రమేష్ ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేపై 351(1), 353(1), 353(2) 49 బీఎన్ఎస్ ప్రకారం జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణకు రావాల్సిందిగా నోటీసులు పంపారు..

# రాహుల్ గాంధీ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు



**హైదరాబాద్, సెప్టెంబరు 20 :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు వేస్తామంటే తాము భయపడ్డామని.. కానీ పేలని తుస్సు బాంబ్‌లే వేశారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అసత్యాలు ప్రసారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.భారత రాజ్యాంగం చాలా గొప్పదని ఉద్ఘాటించారు. రాజ్యాంగమే మనల్ని కాపాడుతుందని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు రామచందర్ రావు.బోగస్ ఓట్లను కూడా ఓట్ చోరీ అంటున్నారని ఫైర్ అయ్యారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ఒక వ్యక్తిని ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతంలో యాడ్ చేస్తే ఓట్ చోరీ అంటారని చెప్పుకొచ్చారు. తాము కూడా తెలంగాణలో చాలా సార్లు ఎలక్షన్ కమిషన్‌ను కలిశామని గుర్తుచేశారు. చిన్న విషయం తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బోగస్ ఓట్లు వేరు, ఓట్ చోరీ వేరని రామచందర్ రావు స్పష్టం చేశారు. ఎలక్షన్ ఓటరు లిస్ట్‌లో డిలీట్ చేయాల్సినవి చాలా ఉన్నాయని గుర్తుచేశారు. డిలీట్ చేయమని దరఖాస్తు చేస్తే.. విచారణ చేసి డిలీట్ చేస్తారని తెలిపారు రామచందర్ రావు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు సెటైర్లు గుప్పించారు. 50 సార్లు ఢిల్లీ వెళ్లినందుకు రేవంత్‌రెడ్డికి ఆఫ్ సెంచరీ సెలబ్రేట్ చేయాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మీరు నెరవేర్చాలని సవాల్ విసిరారు. గ్రూప్ వన్ విషయంలో అభ్యర్థులు అందరికీ నష్టం జరుగుతోందని చెప్పుకొచ్చారు రామచందర్ రావు. 13 ఏళ్ల నుంచి గ్రూప్ వన్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో అధికారులు తగ్గిపోతున్నారని తెలిపారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఉస్మానియాకి వెళ్లిన రేవంత్‌రెడ్డి రూ. 1000 కోట్లు ఇస్తానని చెప్పారని గుర్తుచేశారు. మెస్ బిల్లులు, మెయిం టనెన్స్ లేక విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచిన హామీలు అమలు చేయాలని ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయొద్దని హితవు పలికారు. యుద్ధంలో ఎన్ని విమానాలు కూలిపోయాయో చెప్పామంటేసాధ్యమని రామచందర్ రావు ప్రశ్నలవర్షం కురిపించారు.

# పండగ వేళ టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20:** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను బస్సులను నడపడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రజలను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేలా ఏర్పాట్లు చేసింది. దాదాపు 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్లు కల్పించింది ఆర్టీసీ. సద్దుల బతుకమ్మ ఈనెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. అలాగే, తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6వ తేదీల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది.సవరణ ఛార్జీలు ఈ తేదీల్లోనే. .హైదరాబాద్‌లో ప్రధాన బస్టాండ్లైన ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడిపించనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుపుతోంది టీజీఎస్ ఆర్టీసీ. దసరా స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరించనుంది. ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే సవరణ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని... అవి యధావిధిగా ఉంటాయని సంస్థ వెల్లడించింది.అదే మా లక్ష్యం: సజ్జనార్'బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంటోంది' అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వెల్లడించారు.వెబ్‌సైట్, కాల్ సెంటర్ నెంబర్లు ఇవే.పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ఆయన సూచించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని చెప్పారు.

# వరద బాధితులకు అండగా మాజీ మంత్రి తలసాని




**హైదరాబాద్ :** భారీ వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాంగోపాల్ పేట డివిజన్‌లోని కాచిబౌలి, నల్లగుట్ట, జూలమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలోకి వర్షపునీరు చేరి సామాగ్రి తడిసిపోయి తీవ్రంగా నష్టపోయిన వారికి అండగా నిలవనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి ఆయా ప్రాంతాలలో 1500 బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బియ్యం, పప్పు, నూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు. బాధిత కుటుంబాలకు సరుకుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, కుర్మ హేమలత, టి. మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, లక్ష్మీపతి, ప్రవీణ్ రెడ్డి, ఏసూరి మహేష్, శ్రీహరి, నాగులు, సురేష్ గౌడ్, కిషోర్, ఖలీల్, అశోక్ యాదవ్, పీయూష్ గుప్తా, కట్టా బలరాం, శేఖర్, గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.24న పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మఈ నెల 24 వ తేదీన పీపుల్స్ ప్లాజాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలను సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌ల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా నేతలతో కలిసి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే పండుగ, మహిళలు జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్, సుశీలారెడ్డి, సుమిత్రానంద్, శ్రీదేవి, రజితా రెడ్డి, నిర్మల తదితరులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో ప్రత్యేకంగా సమావేశమై బతుకమ్మ ఏర్పాట్లపై చర్చించారు

# భూపాలపల్లిలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పరిస్థితి ఉద్రిక్తం





**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 20:** జిల్లాలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గాపరిస్థితులు మారాయి. అక్రమ ఇసుక దందాకు సంబంధించి ఇరు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్న పరిస్థితి. ఇసుక దందాపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పరస్పర ఆరోపణలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి రెండు పార్టీ నేతలు ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భూపాలపల్లిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణా నడుస్తోందని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఆయన భార్య జ్యోతి దిష్టిబొమ్మల దహనానికి హస్తం పార్టీ నేతలు పిలుపునిచ్చారు.అయితే కాంగ్రెస్ నేతలే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ దందా చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తూ నిరసనలకు పిలుపునిచ్చారు. విషయం తెలిసిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఇరు పార్టీలకు చెందిన నేతలను గృహనిర్బంధం చేశారు. టేకుమట్ల, మొగుళ్ళపల్లి, భూపాలపల్లి మండలాల వ్యాప్తంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టులు చేశారు. భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నేతలు దహనం చేశారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.

# చిన్నోళ్లను అనవసరంగా టార్గెట్ చేయకండి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్:** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వసూల్ రాజా సీఎం అయితే అధికారులందరూ సుద్దపూసలైతరా..? అని ప్రశ్నించారు. ఇంతవరకు ఏసీబీ అధికారులు ఒక్క అవినీతి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ముట్టుకోలేదు.. ఎందుకని అని ఆర్ఎస్పీ నిలదీశారు. ఎవరినైనా జైలుకు పంపించాలన్నా వాళ్లు బరాబర్ బహుజనులై ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఐపీఎస్ ఎన్ సంజయ్ ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ ని కూడా జైలుకు పంపించాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఆయన మీద ఎలాంటి ఆధారాలు దొరకలేదు కావున వేరే తుఫైల్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారని ఆర్ఎస్పీ తెలిపారు .నాలుగు నెలల్లోనే రూ. 50 కోట్లు మింగిన అగ్ర సివిల్ తిమింగలాలను వదిలేసి పాపం ఆ చిన్న హైదరాబాద్ విద్యుత్ ఇంజినీర్ అంబేద్కర్‌ను మొన్న జైలుకు పంపారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిండని మొన్న గొర్రెల స్కాం అని డైరెక్టర్ డా. రాంచందర్ నాయక్ (%ూ%) ని ఏసీబీ అధికారులు 65 రోజులు జైల్లో పెట్టారు. ఆయన ఇంట్ల ఒక్క పైసా కూడా దొరకలేదు. కేసీఆర్ మీద కోపంతో భూక్యా హరిరాం(%ూ%) సీఈని కూడా 60 రోజులు జైల్లో పెట్టారని తెలిపారు.హైదరాబాద్ సీసీఎస్‌లో ఒక పెద్ద రియల్ స్కాంను పరిశోధిస్తున్న ఒక నిజాయితీ ఏసీపీని రేవంత్ రెడ్డి అంతర్గత కోటరీలో ఉన్న ఒక మాజీ కానిస్టేబుల్ వార్నింగ్ ఇచ్చి మరీ ఏసీబీ కేసు పెట్టి జైలుకు పంపించారు. ఇదంతా కాదు గాని సీఎం కోటరీలో ఉన్న ఒక అధికారి హెచ్ఎండీఏ, ట్రిపుల్ ఆర్ పరిధిలో వేల కోట్ల ఆర్ఆర్ ట్యాక్స్ అంతా తనే వసూలు చేస్తున్నడంట. ఆయనపై ఒక కన్నేసి మీ పారదర్శకత-నిజాయితీ ని నిరూపించుకోండి అని ఏసీబీకి సూచించారు. చిన్నోళ్లను అనవసరంగా టార్గెట్ చేయకండి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. గౌరవ న్యాయస్థానాలు పై విషయాలను గమనించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మనవి చేశారు. .

# సైబర్‌క్రైమ్ పోలీసుల సంచలన ఆపరేషన్




**హైదరాబాద్ :** ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో దేశవ్యాప్తంగా అమాయకులను మోసం చేస్తున్న భారీ సైబర్ నేరగాళ్ల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు కూలదోసారు. పక్కా ప్రణాళికతో.. ప్రాణాలకు తెగించి చేసిన ఆపరేషన్‌లో 14 రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహించి 61 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో నేరాలకు ఉపయోగించిన వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మొబైల్ ఫోన్లు, చెక్‌బుక్స్, ఏటీఎం కార్డులు ఉన్నాయి. ఈ ఆపరేషన్ ద్వారా సైబర్ పోలీసులు.. బాధితులకు కొత్త హోప్ ఇచ్చారు.ఈ గ్యాంగ్ ప్రధానంగా ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని పోలీసులు చెబుతున్నారు. సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్ ద్వారా ఆకర్షించే ప్రకటనలు చేసి బాధితులను ఉచ్చులోకి దింపుతున్నారు. మొదట చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించి, ఆపై పెద్ద మొత్తంలో డబ్బు పెట్టించేలా ప్రలోభపెడుతున్నారు. అంతలోనే సైట్ లేదా యాప్‌ను మూసివేసి పారిపోతున్నారు. ఈ గ్యాంగ్ నుంచి ఇప్పటికే వసూలైన మొత్తాన్ని తిరిగి అందజేయడానికి పోలీసులు చర్యలు ప్రారంభించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా బాధితుల ఖాతాల్లోకి 1.01 కోట్లు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇది ఇప్పటివరకు సైబర్ మోసాల కేసుల్లో తిరిగి ఇచ్చిన డబ్బులో భారీ మొత్తం కావడం గమనార్హం.ఈ సందర్భంగా సైబర్ పోలీసు అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. అధిక లాభాలు వస్తాయని చెప్పి ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకూడదని సూచించారు. తెలియని లింక్స్, యాప్స్‌లో డబ్బు పెట్టడం మోసపోవడానికి దారితీస్తుందన్నారు. ఎలాంటి సందేహాలు ఉంటే సైబర్ హెల్ప్‌లైన్ 1930 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ నేరాల రూపం కూడా మారుతోందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం ఈ ఆపరేషన్‌తో మరోసారి తన శక్తిని నిరూపించుకుంది.

# చర్లపల్లిలో మిస్టరీ డెత్ కలకలం
# గోనె సంచిలో మహిళ మృతదేహం




**హైదరాబాద్:** నగరంలోని చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మిస్టరీ మరణం కలకలం రేపుతోంది. చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో గోనె సంచిలో ఉన్న ఒక మహిళ మృతదేహం వెలుగు చూసింది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారిందిచర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పాత గోడ వద్ద అనుమానాస్పదంగా గోనె సంచి కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని సంచిని తెరిచి చూడగా అందులో ఒక మహిళ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సీఆర్పీ, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో హత్య చేసిన వారి కోసం ఆధారాలు సేకరిస్తున్నారు.

# మరోసారి పాక్‌ను పట్టించుకోని సూర్యకుమార్.

## ఆ జట్టు పేరు చెప్పేందుకు ఇష్టపడని కెప్టెన్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి పాక్‌ను మరోసారి లైట్‌గా తీసుకున్నాడు. కనీసం ఆ దేశం పేరును చెప్పేందుకు అతను ఇష్టపడలేదు. ఆసియా కప్ గ్రూప్ దశను భారత్ అద్భుతంగా ముగించింది. హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఒమన్‌ను 21 పరుగుల తేడాతో ఓడించింది. భారత్ ఇప్పటికే సూపర్ ఫోర్ దశకు అర్హత సాధించింది. ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను మరోసారి ఢీకొట్టబోతున్నది. ఆసియా కప్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో భారత యూఏఈని తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఆ తర్వాత పాకిస్థాన్‌ను ఏడు వికెట్ల తేడాతో మట్టికరిపించింది. అయితే, మూడవ మ్యాచ్‌లో ఒమన్‌పై గెలిచేందుకు మాత్రం చాలా కష్టపడాల్సి వచ్చింది. అయితే, మ్యాచ్‌లో టీమిండియా పలు ప్రయోగాలు చేసింది. సూర్యకుమార్ యాదవ్ చివరి వరకు బ్యాటింగ్‌కు రాలేదు. బౌలింగ్ లోనూ భారత జట్టు ఎనిమిది బౌలర్లను ఉపయోగించుకుంది. ఒమన్‌తో మ్యాచ్ అనంతరం.. పాకిస్థాన్‌తో ఆదివారం జరిగే మ్యాచ్‌పై మీడియా సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించింది. అయితే, తాము సూపర్ 4 కు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశాడు. ఈ సందర్భంగా ఆ జట్టు పేరును చెప్పేందుకు సైతం ఇష్టపడలేదు. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌తో మ్యాచ్ రోజున కెప్టెన్ సల్మాన్ అఘాతో కరచాలనం చేయకపోవడం పోవడం తెలిసిందే. దాంతో పెద్ద వివాదమే




చెలరేగింది. మ్యాచ్ గెలిచిన తర్వాత సైతం భారత ఆటగాళ్లు పాక్ ప్లేయర్లతో కరచాలనం చేయకుండా డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఒమన్ జట్టును టీమిండియా కెప్టెన్ అభినందించారు. ఒమన్ భారత బౌలర్లను బాగా ఎదుర్కొన్నారంటూ బ్యాట్స్‌మెన్‌ను ప్రశంసించాడు. సూర్య మాట్లాడుతూ రాబోయే మ్యాచ్‌లో తప్పనిసరిగా తాను టాప్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పాడు. ఒమన్ అద్భుతమైన క్రికెట్ ఆడిందని తాను భావిస్తున్నానన్నాడు. వారి బ్యాటింగ్ చేయడం చూడటం నిజంగా బాగుందన్నాడు. అయితే, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా గురించి మాట్లాడుతూ బెంచ్‌పై కూర్చొని అకస్మాత్తుగా జట్టులోకి వచ్చిన తుదిజట్టులోకి వచ్చినప్పుడు కొంచెం కష్టంగా ఉంటుందన్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఒమన్ వారిని కౌగిలించు కున్నాడు. హార్దిక్ కూడా అలాగే చేస్తూ కనిపించాడు. సూర్యకుమార్ ప్రత్యర్థిజట్టుసభ్యులతో ఫొటోలు దిగడం విశేషం

## పింక్ జెర్సీలో కనిపించనున్న టీమిండియా వుమెన్స్ టీమ్

ఢిల్లీ అరుణ్ జైట్ల స్టేడియంలో శనివారం ఆస్ట్రేలియాతో జరిగే చివరి వన్డేలలో భారత జట్టు పింక్ కలర్ జెర్సీలో కనిపించనున్నది. రొమ్ము క్యాన్సర్ అవగాహన కల్పించేందుకు ఈ జెర్సీలో టీమిండియా ఆడనున్నది. ఈ మేరకు బీసీసీఐ సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా వీడియోను రిలీజ్ చేసింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, ప్రతీకా రావల్, స్నేహ్ రాణా పింక్ జెర్సీలో కనిపించారు. "రొమ్ము క్యాన్సర్ అవగాహనను ప్రోత్సహించేందుకు టీమిండియా ఇవాళ జరిగే మూడు వన్డేల్లో స్పెషల్‌గా పింక్ కలర్ జెర్సీలను ధరిస్తుందని బీసీసీఐ పేర్కొంది. అయితే, ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తదితర ఫ్రాంచైజీలు సైతం క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలకు మద్దతుగా ప్రత్యేక కిట్‌లో కనిపించాయి. ఇదిలా




ఉండగా.. మూడు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే భారత్-ఆస్ట్రేలియా జట్లు 1-1తో సమయంగా ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిస్తే టీమిండియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. ఈ సెప్టెంబర్ 30 వుమెన్స్ వరల్డ్ కప్ జరుగనున్నది. ఈ మ్యాచ్ కీలక టోర్నీకి ముందు సన్నాహకంగా ఉపయోగపడనున్నది. భారత పేస్ అటాక్, టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌తో సిరీస్‌లో బాగానే రాణించింది. కానీ, మిడిల్ ఆర్డర్ ఆందోళన కలిగిస్తున్నది. బలంగా ఉన్న ఆస్ట్రేలియా బౌలింగ్ లైనప్‌పై అద్భుతంగా రాణించి హర్మన్ ప్రీత్ నేతృత్వంలోని జట్టు భావిస్తున్నారు. మరో వైపు ఆస్ట్రేలియా సైతం ఈ సిరీస్‌ను నెగ్గి ప్రపంచకప్‌కు ముందు భారత్‌పై ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నది.

## అర్ష్‌దీప్ అరుదైన ఘనత టీ20 వేగంగా 100 వికెట్ల తీసిన భారత బౌలర్‌గా రికార్డు

ఆసియా కప్‌లో భాగంగా ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో భారత ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అరుదైన ఫీట్‌ను సాధించాడు. ఒక వికెట్‌ను పడగొట్టి అంతర్జాతీయ టీ20లో వంద వికెట్ల తీసిన భారతీయ బౌలర్‌గా ఘనత సాధించాడు. అబుదాబిలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 188 పరుగులు చేసింది. ఆ తర్వాత ఒమన్ జట్టు నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 167 పరుగులు మాత్రమే చేయగలిగింది. అయితే, ఆమిర్ కలీమ్, హమ్మద్ మీర్జా 93 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి టీమిండియా బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నారు. కానీ, ఈ ఇద్దరు జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయారు. ఇక టీ20లో అంతర్జాతీయ క్రికెట్లో అత్యంత వేగంగా వంద వికెట్లు తీసిన బౌలర్‌గా అర్ష్‌దీప్ నిలిచాడు. అంతర్జాతీయ టీ20లో వంద వికెట్లు తీసిన ఈ ఫాస్ట్ బౌలర్ కేవలం 64 మ్యాచ్‌ల్లోనే ఈ మైల్‌స్టోన్‌ను చేరుకున్నాడు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే మూడో బౌలర్‌గా నిలిచాడు. అత్యంత వేగంగా వంద వికెట్లు తీసిన రికార్డు ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ పేరిట ఉన్నది.




కేవలం 53 మ్యాచుల్లోనే ఈ మైలురాయిని చేరాడు. ఆ తర్వాత శ్రీలంకకు చెందిన వానిందు హసరంగా 63 మ్యాచ్‌ల్లో 100 వికెట్లు సాధించాడు. అర్ష్‌దీప్ తర్వాత.. పాకిస్తాన్‌కు చెందిన హారిస్ రౌఫ్ (71 మ్యాచ్‌లు), ఐర్లాండ్‌కు చెందిన మార్క్ అడైర్ (72 మ్యాచ్‌లు) ఈ జాబితాలో ఉన్నారు. ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి స్థానంలో హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ జట్టులోకి వచ్చారు. ఈ మ్యాచ్‌లో ఇద్దరూ చెరో వికెట్ తీశారు. ఇది భారత జట్టుకు 250వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్. టైటిల్‌ను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ టోర్నమెంట్‌లోకి అడుగుపెట్టిన భారత్‌కు ఆరంభం బలంగానే లభించింది. తొలి మ్యాచ్‌లో యూఏఈని తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి సూపర్ ఫోర్ దశకు చేరుకుంది.

## అక్షర్ పటేల్ తలకు గాయం పాక్‌తో మ్యాచ్‌లో ఆడేది డౌటే

దుబాయ్: ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తలకు గాయమైంది. ఆసియాకప్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. అయితే ఆదివారం పాకిస్థాన్‌తో జరిగే సూపర్ ఫోర్ కేటగిరీ మ్యాచ్‌లో అతను ఆడేది డౌట్‌గా కనిపిస్తోంది. 15వ ఓవర్‌లో హమ్మద్ మీర్జా ఇచ్చిన క్యాచ్‌ను అందుకోబోయి అక్షర్ కిందపడ్డాడు. ఆ సమయంలో అతని తల నేలకు బలంగా తగిలింది. ఆ తర్వాత వెంటనే అతను ఫీల్డ్ వదిలి డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాడు. మ్యాచ్ ముగిసే వరకు అతను మళ్లీ మైదానంలోకి రాలేదు. ఛేజింగ్ సమయంలో అక్షర్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా 21 రన్స్ తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో అక్షర్ పటేల్



బ్యాటర్‌గా రాణించాడు అతను 13 బంతుల్లో 26 రన్స్ చేశాడు. నాలుగో వికెట్‌కు సంజూ శాంసన్‌తో కలిసి అతను వేగంగా 45 రన్స్ జోడించాడు. ఒకవేళ పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు అక్షర్ దూరం అయితే, అప్పుడు త్రీ స్పిన్నర్ ఫార్ములాతో ఇండియా బరిలోకి దిగేది కష్టమే అవుతుంది. ఒమన్‌తో మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తికి రెస్ట్ ఇచ్చారు. అయితే ఆదివారం జరిగే మ్యాచ్‌లో అతను ఆడే అవకాశం ఉంటుంది. మరో స్పెషలిస్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఉన్నాడు. ఆల్‌రౌండర్ విషయానికి వస్తే రియాన్ పరాగ్ లేదా వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో చోటు దక్కే అవకాశాలు ఉంటాయి.

# 24 గంటల్లోపు అమెరికాకు తిరిగి వచ్చేయండి

## హెచ్-1 బీ వీసాదారులకు టెక్ కంపెనీలు కీలక ఆదేశాలు

హెచ్-1బీ వీసా విషయంలో ట్రంప్ తాజా నిర్ణయంతో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. మైక్రోసాఫ్ట్ మెటా వంటి ప్రధాన ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. వీసాదారులందరూ కనీసం 14 రోజుల పాటూ అమెరికాను విడిచి వెళ్లొద్దని సూచించాయి. ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న ఉద్యోగులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు రావాలని ఆదేశించాయి. అమెరికాలో తమ భవిష్యత్తు కోసం విదేశీ ఉద్యోగులు ఈ ఆదేశాలను పాటించాలని కోరాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఆయా సంస్థలు అంతర్గత మెయిల్స్ పంపినట్లు తెలిసింది. హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు అంటే సెప్టెంబర్ 21 లోపు ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఆదేశించాయి. అమెరికా (లో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులకు కంపెనీలు సిద్ధంగా లేనట్లయితే వర్క్ వీసాపై వెళ్లేవారు ఇంటి ముఖం పట్టాల్సిందే. దీని ప్రభావం భారతీయ వృత్తి నిపుణులు, నైపుణ్యం కలిగిన చైనా కార్మికులపై ఆధారపడే టెక్ రంగంపై అధికంగా ఉండనుంది. అదేవిధంగా అగ్రరాజ్యంలో




మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయాలనుకునే భారతీయుల ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉన్నది. హెచ్-1బీ వీసాలు ఏ కంపెనీలకు ఎన్నంటే.. ?అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు టెక్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం పెద్ద దెబ్బే అని చెప్పాలి. ఎందుకంటే.. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ (%ఐజూ%) రెండో స్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

## జీఎస్టీ సంస్కరణలు సిలిండర్ ధరలు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. జీఎస్టీ కౌన్సిల్ 26వ సమావేశంలో గణనీయమైన మార్పులు చేశారు. హానికారక వస్తువులు మినహా అన్ని ఉత్పత్తులపై జీఎస్టీని 5, 18శాతం రేట్ల పరిధిలోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నాలుగు శ్లాబులు ఉండగా.. ఇకపై రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. అదనంగా 40శాతం స్పెషల్ పన్ను ఉంటుంది. చాలా వస్తువులపై జీఎస్టీని సున్నాకి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పులు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, అనేక ముఖ్యమైన వస్తువులపై పన్నును సున్నాకి తగ్గించాలని నిర్ణయించారు. ఈ మార్పులు సెప్టెంబర్ 22న, నవరాత్రి మొదటి రోజు నుండి అమల్లోకి వస్తాయి. ఈ మార్పులు సిలిండర్ల ధరను ప్రభావితం చేస్తాయా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నెల 3న సబ్సిడీ లేని సిలిండర్లు రెండూ 5శాతం జీఎస్టీ జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఎల్‌పీజీపై జీఎస్టీని కౌన్సిల్ ఎలాంటి మార్పులు చేయలేదు. దాంతో జీఎస్టీ పెరగడం లేదంటే తగ్గే అవకాశాలు లేవు. గృహ, వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల జీఎస్టీ రేట్లను




సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి రానుండగా.. గతంలో మాదిరిగానే సిలిండర్‌పై గతంలో ఉన్న జీఎస్టీనే వర్తించనున్నది. అయితే, గృహ, వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్లపై జీఎస్టీ రేట్లను భిన్నంగా ఉంటాయి. గృహ వినియోగం కోసం సబ్సిడీ, సబ్సిడీ లేని సిలిండర్లు రెండూ 5శాతం జీఎస్టీ శ్లాబులో ఉంటాయి. హొటల్స్, తినుబండారాలు, రెస్టారెంట్లు, ఫుడ్ ట్రక్కులు, మెస్ కిచెన్‌లు తదితర వాణిజ్య అవసరాల కోసం వినియోగించే కమర్షియల్ సిలిండర్లపై జీఎస్టీ 18శాతం వర్తిస్తుంది. జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చినప్పటికీ డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్లపై రేట్లు యథావిధిగా కొనసాగుతుండడంతో జనాలకు ఊరట కలుగడం లేదు. అయితే, అనేక వస్తువులపై పన్ను కోతలు విధించడంతో కొంత వరకు ఊరట కలిగే అవకాశాలున్నాయి.

## వారసులకు సులభంగా సెక్యూరిటీల బదిలీ


న్యూఢిల్లీ: నామినీల నుంచి వారసులకు షేర్లు, రుణ పత్రాలు, మ్యూచువల్ ఫండ్స్ వంటి సెక్యూరిటీల బదిలీ ని మార్కెట్ నియంత్రణ మండలి సెబీ సులభతరం చేసింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం నామినీలు వీటిని చట్టబద్ధ వారసులకు బదిలీ చేస్తే కొన్ని సమయాల్లో వాటిని 'బదిలీ'గా పరిగణించి, మూలధన లాభాల పన్ను (సీజీటీ) విధిస్తున్నారు. అయితే 1961 నాటి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 47 (ఐఐఐ) ప్రకారం ఇలాంటి లావాదేవీలపై చెల్లించే పన్నుపై నామినీలు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చు. దీనికి వచ్చే ఏడాది జనవరి 1 నుంచి తెరపడనుంది. ఇందుకోసం టీఎల్‌హెచ్ (ట్రాన్స్‌మిషన్ టు లీగల్ హెయిర్స్) పేరుతో కొత్త కోడ్ అమలు చేస్తారు. దీనివల్ల నామినీలపైనా ఎటువంటి పన్నుల భారం పడదని సెబీ పేర్కొంది. ఏఐఎఫల ఎన్ఏవీలు ప్రత్యామ్నాయ పెట్టుబడి పథకాల (ఏఐఎఫ్) నికర ఆస్తుల విలువ (ఎన్ఏవీ)ల ప్రకటనల్లో పారదర్శకత కోసం సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి శుక్రవారం ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ




సంస్థలు ఇక ప్రతి 15 రోజులకు ఒకసారి తమ డిపాజిటరీ వ్యవస్థల్లో ఆయా పథకాల ఎన్ఏవీలను అప్‌డేట్ చేయాలని ఆదేశించింది. ఒకవేళ ఈ సంస్థలే ఈ పథకాల పెట్టుబడుల విలువను లెక్కిస్తే ఏ తేదీన లెక్కించారనే విషయాన్ని తమ రికార్డుల్లో నమోదు చేయాలని సెబీ కోరింది. ఈ సర్క్యులర్‌ను 45 రోజుల్లో ఏఐఎఫలు అమలు చేయాలని సెబీ కోరింది.

## పెరిగిన బంగారం ధర భారీగా పెరిగిన వెండి

సెప్టెంబర్ 20న కొన్ని గంటల వ్యవధిలోనే బంగారం ధరలు షాకిచ్చాయి. నిన్నటితో పోలిస్తే ఉదయం 6 గంటల సమయానికి దాదాపు 200 రూపాయలకుపైగా పెరిగింది. అదే కొన్ని గంటల వ్యవధి అంటే 11 గంటల సమయానికి తులం బంగారం ధరపై 820 రూపాయలు ఎగబాకింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,12,150 రూపాయల వద్ద ఉంది. ఇక 22 క్యారెట్లపై కూడా భారీగా పెరిగింది. దీనిపై 750 రూపాయలు పెరిగింది. దీంతో తులం ధర 1,02,800 వద్ద చేరుకుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధరపై కూడా పెరిగింది. దీనిపై 610 రూపాయలు పెరిగి ప్రస్తుతం 84,110 రూపాయల వద్ద ఉంది. ఒక విధంగా



నిన్నటి ధరలతో పోలిస్తే ఇప్పటి వరకు సుమారు వెయ్యి రూపాయల వరకు పెరిగింది. ఇక వెండి కూడా తగ్గేదేలే అన్నట్లు కొనసాగుతోంది. కిలోపై ఏకంగా 2000 రూపాయల వరకు పెరిగింది. పెరిగిన ధరతో ప్రస్తుతం కిలో ధర 1,35,000 రూపాయలకు చేరుకుంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై నగరాల్లో అయితే మరింత ఎక్కువగానే ఉంది. ఇక్కడ కిలో వెండి ధర 1,45,000 రూపాయల వద్ద ఉంది. మీరు బంగారం లేదా వెండి కొనాలని ఆలోచిస్తుంటే మీ కొనుగోలు చేయడానికి ముందు వాటి వాస్తవ ధరలను తెలుసుకోవాలి. భారతదేశంలో బంగారం ధర భారతీయ సంస్కృతిలో, బంగారాన్ని ఒక ఆభరణాల వస్తువుగా మాత్రమే కాకుండా ముఖ్యమైన పెట్టుబడి, పొదుపు సాధనంగా కూడా పరిగణిస్తారు. వివాహాలు, పండుగల సమయంలో దీనికి అధిక డిమాండ్ ఉంటుంది.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

ఆదివారం,
సెప్టెంబర్ 21, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




# ఓజీ సినిమా టికెట్‌ను రూ.1లక్షరూపాయిలకు కొన్న అభిమాని



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ సినిమా కోసం ఫ్యాన్స్ మొత్తం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. హరిహరవీరమల్లు సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ లుక్ లో కనిపించనున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన వీడియోలు, సాంగ్స్, పోస్టర్స్ సినిమాపై భారీ బజ్ ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 25న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.వరుసగా తొమ్మిది ఫ్లాప్స్.. క్రేజ్ మాత్రం పీక్స్.. గ్లామర్ డోస్ పెంచేసిన కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ఇదిలా ఉంటే చిత్తూరులోని ఓ యువకుడు పవన్‌పై అభిమానాన్ని చాటుకున్నాడు. నగరంలోని రాఘవ థియేటర్‌లో ఓజీ సినిమా మొదటి టికెట్‌ను అక్షరాల లక్ష రూపాయలకు కొనుగోలు చేశాడు. ఇక ఆ లక్ష రూపాయలను పవన్ ఆఫీస్‌కు పంపించేందుకు థియేటర్ యాజమాన్యం ప్రయత్నిస్తోంది. గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా డబ్బును పంపించేందుకు సిద్ధమైంది. మరోవైపు టికెట్ కొన్న అభిమాని శ్రీరామ్‌లోచన్‌ను పవన్ ఫ్యాన్స్ అభినందిస్తున్నారు. అభిమానంతో టికెట్ కొనడమే కాదు%ా% ఆ డబ్బును గ్రామాభివృద్ధి వాడాలన్న విషయం హర్షనీయం అంటున్నారు.సౌందర్యతో పాటు నేను ఆ హెలికాప్టర్‌లో వెళ్ళాల్సింది.. సీనియర్ హీరోయిన్ ఎమోషనలఇక ఓజీ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు. కాగా 'ఓజీ' నిర్మాతల విజ్ఞప్తి మేరకు టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ప్రీమియర్స్ షోస్ కు కూడా పర్మిషన్ ఇచ్చింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఓజీ ప్రీమియర్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.100, మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది సర్కార్

# విజయ్ ఆంటోనీ పొలిటికల్ థ్రిల్లర్ 'భద్రకాళి' ఎలా ఉందంటే.




సంగీత దర్శకుడిగా కెరీర్ ప్రారంభించి హీరోగా ఎంట్రీ ఇచ్చారు విజయ్ ఆంటోని. సంగీత దర్శకుడిగా కొనసాగుతూనే నటుడిగా సెలెక్టివ్ సినిమాలతో దూసుకెళ్తున్నారు. హీరోగా ఇప్పటికి 25 సినిమాలు చేశారు. ఆయన నటించిన 25వ చిత్రం 'శక్తి తిరుమగన్'. తెలుగులో 'భద్రకాళి' టైటిల్‌తో అనువదించారు. తృప్తి రవీంద్ర కథానాయిక. రియా జీతు, సునీల్ కిర్పాలాని, సెల్ మురుగన్ కీలక పాత్రధారులు. తమిళంలో 'అరువి' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న అరుణ్ ప్రభు దర్శకుడు. దర్శకుడిగా ఆయనకు మూడో సినిమా ఇది. తెలుగు, తమిళ భాషల్లో శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిందీ సినిమా. విజయ్ ఆంటోని గత చిత్రం మార్గాన్ ఆశించిన ఫలితం ఇవ్వలేదు. మరీ చిత్రం ప్రేక్షకుల్ని ఏమేరకు మెప్పించిందో చూద్దాం.కథ:


కిట్టూ (విజయ్ ఆంటోని) సెక్రటేరియట్‌లో పవర్‌ఫుల్ బ్రోకర్. రాజకీయ నాయకులు, ఐజీ ట్రాన్స్‌ఫర్, ఎమ్మెల్యే మర్డర్ వరకూ ఎలాంటి పనైనా క్షణాల్లో పూర్తి చేయగల సామర్థ్యం ఉన్నవాడు. ఇవే కాదు.. సాధారణ జనాలకు మంచీ చేస్తూ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటాడు. ఢిల్లీలో పెద్ద పదవిలో ఉన్న మేడం-కి చెందిన 300 ఎకరాల ల్యాండ్ విషయంలో కిట్టూ కలగజేసుకోవడంతో ఇదంతా చేస్తుంది ఎవరా అని మేడమ్‌తోపాటు దేశానికి రాష్ట్రపతి కావడమే టార్గెట్‌గా పెట్టుకున్న అభయంకర్ (సునీల్ కిర్పాలాని) కిట్టూపై నిఘా పెడతాడు. పన్నెండేళ్లుగా బ్రోకర్‌గా పని చేస్తూ ఆరు వేల కోట్లు కూడబెట్టాడని తెలుస్తుంది. ఆ కారణంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకుంటారు. అలా తీసుకునేలా చేస్తాడు అభయంకర్. ఈ విషయాన్ని గ్రహించిన కిట్టూ ఏం చేశాడు.. అసలు అతని బ్యాగ్రౌండ్ ఏంటి? బ్రోకర్‌గా ఇంత మొత్తం ఎందుకు సంపాదించాడు. ఆ డబ్బుని ఏం చేశాడు అన్నది కథ.కిట్టూ ఓ పవర్ఫుల్ బ్రోకర్ దేశంలో ఏ పనైనా చేయగలడు అని చూపించే ఎలివేషన్లతో కథ మొదలైంది. కిట్టూ చేసే ప్రతి పని ఆసక్తిగా కథను ముందుకు తీసుకెళ్లింది. కథ ఎక్కడ మొదలై ఎక్కడికి వెళ్తుంది. అనేది ప్రేక్షకుడి ఊహకు అందకుండా దర్శకుడు రన్ చేశాడు. స్టోరీ రన్ ఎత్తులు పైఎత్తులు, ఇంటెలిజెన్స్ ఆకట్టుకున్నాయి. కిట్టును పోలీసులు అదుపులోకి తీసుకునే వరకూ కూడా కథ అత్యంత వేగంగా కథ నడుస్తుంది. బ్రోకర్ గా ఉన్నా ఎంతోమందికి మంచి చేస్తూ అతని టార్గెట్ ఏంటో చెప్పకుండా ఆసక్తికరంగా నడిపించారు. అక్కడి దాకా పెద్దగా పేరు పెట్టక్కర్లేదు. ఇంటర్వెల్ నుంచి కథ ట్రాక్ తప్పిన భావన కలుగుతుంది. సెకండాఫ్లో అతని బాల్యం, బ్రోకర్ గా మారడానికి కారణాలు చూపించారు. కిట్టు వర్సెస్ అభయంకర్ గేమ్ మొదలు అయ్యాక కథ అంతా రెగ్యులర్ ఫార్మెట్లోకి వెళ్లిపోతుంది. ఫస్టాఫ్ లో హీరో చూపించిన ఇంటెలిజెన్స్ సెకెండాఫ్ లో లేదు. ఇన్వెస్టిగేషన్, అభయంకర్ ఆట కట్టించడానికి హీరో వేసిన ప్లాన్స్ ఇంకాస్త బాగా రాసుకుని ఉంటే బాగుండేది. వాట్ నెక్స్ట్ అనేది క్లియర్ గా తెలిసిపోతూ ఉంటుంది. కథలో హీరో ఆశయం చాలా పెద్దది. అయితే అది నెరవేరడం ఇప్పుడున్న పొలిటికల్ వ్యవస్థలో సాధ్యం కాదు. అయితే వాటిని జనాలకు అర్ధమయ్యేలా చెప్పినా సరిపోయేది. అలా చెప్పే ప్రయత్నం చేస్తూ తీసిన సన్నివేశాలు పేలవంగా ఉండి... సెకెండాఫ్ అంతా క్లాస్ పీకిన భావనసెకెండాఫ్ అంతా క్లాస్ పీకిన భావన కలుగుతుంది. నటీనటులు, సాంకేతిక నిపుణుల పనితీరుకు వస్తే.. నటుడిగా విజయ్ ఆంటోని కథల ఎంపిక బావుంటుంది. కథకు తగ్గట్టు అతని పాత్ర తీరు కూడా అలరిస్తుంది. ఈ సినిమాలో కిట్టూ పాత్ర కూడా అలాగే ఉంది. పాత్ర పరిధి మేరకు చక్కగా నటించాడు. హ్యాండ్సమ్ గా ఉన్నాడు. హీరోయిన్ తృప్తి రవీంద్రది చిన్న పాత్రే. కిట్టూకి భార్యగా చక్కని నటన కనబర్చింది. రాష్ట్రపతి కావాలని కొన్నేళ్లగా తపన పడుతున్న వ్యక్తిగా, రాజకీయ నేతల వెనుక ఉన్న మాస్టర్ మైండ్ ప్లాన్స్ ఇచ్చి గవర్నమెంట్ను శాసించే వ్యక్తిగా సునీల్ కిర్పాలనీ ఇందులో కనిపించారు. ఆ పాత్రకు ఆయన న్యాయం చేశాడు. స్పెషల్ ఆఫీసర్ రామ్ పాండేగా కిరణ్ నటన బావుంది. ఇన్వెస్టిగేషన్ సీన్స్ కొంత బావున్నాయి. రియా జీతూ కూడా ఇన్వెస్టిగేషన్ టీమ్ లో కనిపించి మెప్పించారు. హీరోకి సపోర్టివ్ రోల్లో మారుతిగా సెల్ మురుగన్ అలరించారు. సినిమాటోగ్రఫీ బావుంది. విజయ్ ఆంటోని సంగీతం సినిమాకు ప్లస్ అవుతుంది. నేపథ్య సంగీతం ముందుకు తీసుకెళ్లింది. నిర్మాణ పరంగానూ బావుంది. సెకెండాఫ్లో కొన్ని సన్నివేశాలకు కత్తెర వేయాల్సింది.సినిమా అంటే వినోదం మాత్రమే కాదు.. సామాజిక బాధ్యత, సొసైటీకి ఏదో మంచి చెప్పాలని ఆలోచించే దర్శకులు కొంతమంది ఉంటారు. ఈ సినిమా చూశాక దర్శకుడు అరుణ్ ప్రభు కోవకు చెందినవారే అనిపిస్తుంది. ఆయన ఎంచుకున్న కథలో రాజకీయాలు, నల్లధనం, అవినీతిపై ప్రశ్నలు సంధించడం వంటివి ఉన్నాయి. ఈ తరహా కథాంశంతో ఇప్పటికే. 'భారతీయుడు', 'అపరిచితుడు', 'శివాజీ' వంటి సినిమాలు వచ్చాయి. అయితే శంకర్ తీసిన సినిమాల్లో సమస్యతోపాటు వాటికి పరిష్కారం కూడా చూపించారు. ఇందులో ప్రశ్నలు మాత్రమే సంధించారు దర్శకుడు అరుణ్ ప్రభు. ఆ విషయంలో సక్సెస్ అయ్యారు కానీ వాటికి పరిష్కర మార్గం కూడా చూపించి ఉంటే రిజల్ట్ ఇంకా బావుండేది. సినిమా ముగింపు తేలిపోయింది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ, కేంద్రం మీద కూడా పంచ్లు బాగానే వేశారు. పొటిలికల్ థ్రిల్లర్ కథలు ఇష్టపడేవారు ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే కొంత వరకూ సంతృప్తి చెందుతారు. రెగ్యులర్ సినీ గోయర్స్ ను మాత్రం ఆకట్టుకోవడం కష్టమే!


# వంగా ఎఫెక్ట్ కల్కి ట్వీట్ దీపిక ఔట్



సందీప్ రెడ్డి వంగాతో వివాదం తర్వాత దీపిక పదుకొనే కెరీర్ డైలమాలో పడిందా..? బాలీవుడ్‌లో ఎన్నో ఏళ్లుగా దీపిక కట్టుకున్న సామ్రాజ్యం.. వంగా వైరంతో బీటలు బారిందా..? దీపికను అప్రోచ్ అవ్వడానికి దర్శకులు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారా..? కల్కి 2 నుంచి దీపికను తప్పించడానికి కారణమేంటి..? ఈమెకు వర్క్ మీద కమిట్‌మెంట్ లేదా..?దీపిక పదుకొనే.. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేని పేరు. కానీ ఈమెను ఆ మధ్య మరో రకంగా ప్రపంచానికి పరిచయం చేసారు అర్జున్ రెడ్డి దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. దీపిక పదుకొనే.. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేని పేరు. కానీ ఈమెను ఆ మధ్య మరో రకంగా ప్రపంచానికి పరిచయం చేసారు అర్జున్ రెడ్డి దర్శకుడు సందీప్ రెడ్డి వంగా.ఒకే ఒక్క ట్వీట్‌తో దీపిక కెరీర్ తలకిందులైంది. స్పిరిట్ నుంచి దీపికను తీసేసి.. త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు సందీప్. అక్కడితో ఆగకుండా కథ లీక్ చేస్తుందంటూ దీపికపై ట్వీట్ చేసారు వంగా. ఒకే ఒక్క ట్వీట్‌తో దీపిక కెరీర్ తలకిందులైంది. స్పిరిట్ నుంచి దీపికను తీసేసి.. త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు సందీప్. అక్కడితో ఆగకుండా కథ లీక్ చేస్తుందంటూ దీపికపై ట్వీట్ చేసారు వంగా.రెమ్యునరేషన్ విషయంలో తగ్గేదే లే అంటుంటారు దీపిక పదుకొనే. స్పిరిట్ విషయంలోనూ ఇదే గొడవ చిలికి చిలికి గాలివానలా మారింది. 20 కోట్లతో పాటు.. ఇష్టమొచ్చిన కండీషన్స్ పెట్టేసరికి.. ఈమెనే పక్కనబెట్టారు వంగా. రెమ్యునరేషన్ విషయంలో తగ్గేదే లే అంటుంటారు దీపిక పదుకొనే. స్పిరిట్ విషయంలోనూ ఇదే గొడవ చిలికి చిలికి గాలివానలా మారింది. 20 కోట్లతో పాటు.. ఇష్టమొచ్చిన కండీషన్స్ పెట్టేసరికి.. ఈమెనే పక్కనబెట్టారు వంగా.ఇప్పుడు కల్కి 2 టీం కూడా తమ సినిమా నుంచి దీపిక పదుకొనేను తప్పించినట్లు తెలిపింది. కల్కి లాంటి సినిమాలు చేయాలంటే కమిట్‌మెంట్ ఎక్కువగా ఉండాలని ట్వీట్ చేసింది వైజయంతి మూవీస్. ఇప్పుడు కల్కి 2 టీం కూడా తమ సినిమా నుంచి దీపిక పదుకొనేను తప్పించినట్లు తెలిపింది. కల్కి లాంటి సినిమాలు చేయాలంటే కమిట్‌మెంట్ ఎక్కువగా ఉండాలని ట్వీట్ చేసింది వైజయంతి మూవీస్.ఈ లెక్కన వర్క్‌పై దీపికకు శ్రద్ధ లేదని ఇన్ డైరెక్టుగా చెప్పారు కల్కి మేకర్స్. పైకి సాఫ్ట్‌గా ట్వీట్ చేసారు కానీ.. ఈ ట్వీట్ వెనక ఎన్ని విభేదాలు వచ్చుంటాయో అర్థమైపోతుంది. కల్కి, స్పిరిట్ నుంచి తప్పించినా.. దీపిక చేతిలో ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమా ఉంది. ఈ లెక్కన వర్క్‌పై దీపికకు శ్రద్ధ లేదని ఇన్ డైరెక్టుగా చెప్పారు కల్కి మేకర్స్. పైకి సాఫ్ట్‌గా ట్వీట్ చేసారు కానీ.. ఈ ట్వీట్ వెనక ఎన్ని విభేదాలు వచ్చుంటాయో అర్థమైపోతుంది. కల్కి, స్పిరిట్ నుంచి తప్పించినా.. దీపిక చేతిలో ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమా ఉంది..


# ఇలాంటి వారిని వదిలిపెట్టొద్దు సీనియర్ జర్నలిస్ట్ పై మంచు లక్ష్మీ ఫిర్యాదు.






మంచు లక్ష్మీకి కోపంతో ఊగిపోయింది. దీనికి కారణం ఓ జర్నలిస్టు అడిగిన.. అత్యంత హేయమైన ప్రశ్న. మంచు లక్ష్మి అంటే.. తెలుగు వారికి సుపరిచితమే. చాలా జోవియల్‌గా ఉంటారు. సరదాగా మాట్లాడతా రు. ఎలాంటి విషయాన్నైనా తనదైన శైలిలో స్వీకరిస్తారు. అదే తీరుతో మాట్లాడతారు. కాని.. ఇటీవల ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నతో ఆమె హర్ట్ అయ్యారు. ఆగ్రహంతో ఊగిపోయారు. లక్ష్మీ దక్ష అనే సినిమాలో నటించిన మంచు వారి అమ్మాయి.. ప్రమోషన్ కోసం.. గ్రేట్‌ఆంధ్ర యూట్యూబ్ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. జర్నలిస్టు కమ్ యాంకర్‌గా చేస్తున్న సదరు వ్యక్తి మంచు లక్ష్మి విషయంలో పర్సనల్‌గా వెళ్లారు. వయసు, దుస్తుల విషయంలో ఆ జర్నలిస్టు ప్రశ్నలు అడగడంతో.. మంచులక్ష్మి ఖంగుతిన్నారు. ఈ వయసులో ఈ డ్రెస్సులు వేసుకోవడం ఏంటంటూ ఆ జర్నలిస్టు అడగడంతో ఆగ్రహించిన ఆమె.. ఇదే ప్రశ్న ఓ పెద్ద హీరోని అడగగలరా అంటూ రివర్స్‌లో ప్రశ్నించారు. దీనికి ఆయన తెల్లమొహం వేశారు. కాని.. మంచులక్ష్మి మాత్రం డీప్‌గా హర్ట్ అయ్యారు.ఆ జర్నలిస్టు వేసిన ప్రశ్న తనను తీవ్రంగా బాధించిందని, వ్యక్తిగత హుందాతనాన్ని దెబ్బతీసేలా ఉందని ఆమె ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేశారు. ఇది జర్నలిజం కాదని, కేవలం ప్రాచుర్యం పొందడం కోసం, వీడియో వైరల్ కావడం కోసమే ఇలాంటి ప్రశ్నలు అడుగుతున్నారని ఆమె ఆరోపించారు. జర్నలిస్టుల మీద తనకు ఎంతో గౌరవం ఉంది. కానీ ఇది జర్నలిజం కాదు, కనీసం విమర్శ కూడా కాదు. పురుషాధిపత్యం ఉన్న ఈ పరిశ్రమలో ఎన్నో కష్టాలు పడి నిలదొక్కుకున్నా అంటూ ఫిల్మ్ చాంబర్‌కు చేసిన ఫిర్యాదులో రాసుకొచ్చారు. ఇలాంటి సమయంలో మౌనంగా ఉంటే, భవిష్యత్తులో కూడా ఇదే ప్రవర్తన కొనసాగుతుందని.. ఆ పేరుమోసిన జర్నలిస్టుపై ఫిల్మ్ ఛాంబర్ వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటు రాష్ట్ర మహిళా కమిషన్‌కీ ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నారుఅసలు యూట్యూబ్ జర్నలిస్టులపై వారి యాజమాన్యాలపై సినిమా నటులు, సెలబ్రిటీలు గుర్రుగానే ఉన్నారు. లేనిపోని ప్రశ్నలు అడగడమే కాదు.. తప్పుడు కథనాలను ఆన్‌లైన్లో పెట్టడం.. వారికి అలవాటైపోయింది. ఇటీవల నటి గాయత్రి భార్గవి ఓ యూట్యూబ్ చానల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూకి సంబంధించిన పెట్టిన థంబ్ నెయిల్ చూసి ఆమె ఫైర్ అయ్యారు. క్లిక్‌బెయిట్స్ కోసం.. పిచ్చి పిచ్చి థంబ్‌నెయిల్స్ పెట్టి తమ పరువు తీస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వీళ్లే కాదు.. ఇటీవల టాప్ హీరోయిన్ ఐశ్వర్యారాయ్ కూడా తన ఫొటోతో ఏఐలో తప్పుడు చిత్రాలను జెనరేట్ చేస్తున్నారంటూ కోర్టులోనే ఈ విషయంపై పోరాడి.. ఆర్డర్స్ తెచ్చుకున్నారు. తమిళనటి ఐశ్వర్య లక్ష్మీ కూడా వెబ్‌సైట్ల తప్పుడు కథనాలకు బాధితురాలిగా మిగిలారు. ఆమె సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివిటీని తట్టుకోలేక.. వాటి నుంచి వైదొలిగి ప్రశాంతంగా ఉంటానంటూ ప్రకటించారు. ఇలా.. యూట్యూబ్ చానళ్లు, వెబ్‌సైట్లు.. పార్ట్‌టైమ్ జర్నలిస్టుల వల్ల సెలబ్రిటీలు, నటులు, ఆఖరికి సాధారణ ప్రజలు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి వీరి ఆగడాలు ఇంకెన్నిరోజులు సాగుతాయి?

# రెండు కోట్లతో తీస్తే 50 కోట్లు



చిన్న సినిమాగా విడుదలై, సంచలన విజయాన్ని అందుకుంది 'లిటిల్‌హార్ట్స్'. ప్రముఖ యూట్యూబర్ మౌళి తనూజ్ హీరోగా నటించిన ఈ సినిమాలో శివానీ నాగారం కథానాయిక. సాయి మార్తాండ్ ఈ యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ కు దర్శకత్వం వహించారు. రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, సత్య కృష్ణన్, జయకృష్ణ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్ వెబ్ సిరీస్ తో ఆకట్టుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్ నిర్మాతగా మారి లిటిల్ హార్ట్స్ సినిమాను నిర్మించాడు. టీచర్స్ డే కానుకగా సెప్టెంబర్ 05న ఎలాంటి అంచనాలు లేకుండా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఫస్ట్ షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ముఖ్యంగా యూత్ ను ఈ మూవీ తెగ ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్ సైతం ఈ సినిమాను చూసేందుకు థియేటర్లకు పరుగులు తీస్తున్నారు. కేవలం రూ. 2 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ లిటిల్ హార్ట్స్ మూవీ ఇప్పటివరకు సుమారు రూ. 50 కోట్ల కు చేరువలో ఉందని తెలుస్తోంది. విజయ్ దేవరకొండ, మహేష్ బాబు, అల్లు అర్జున్, నాని, మంచు మనోజ్, అడివి శేష్, బండ్ల గణేశ్ తదితర స్టార్ హీరోలు, సినీ ప్రముఖులు కూడా లిటిల్ హార్ట్స్ సినిమాను చూసి ప్రశంసల వర్షం కురిపించారు. ఇప్పటికీ ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతోంది. అదే సమయంలో చాలా మంది ఈ సినిమాను ఓటీటీలో చూడాలని ఉవ్విళ్లూరుతున్నారుఈ క్రమంలో లిటిల్ హార్ట్స్ సినిమా అక్టోబర్ 02 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో కొన్ని పోస్టులు కూడా వైరలవుతున్నాయి. వీటిపై ఈటీవీ విన్ ఓటీటీ స్పందించింది. ఫేక్ పోస్టులు, వార్తలపై స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. అక్టోబరు 2న లిటిల్ హార్ట్స్ సినిమా విడుదల అవుతుందంటూ ట్రెండ్ అవుతున్న ఫేక్ పోస్టర్‌ను పంచుకుంటూ 'ఇలా నకిలీ ప్రచార ఫొటోలను వ్యాప్తి చేస్తే, మీ ఫోను మీద ఒట్టే' అంటూ తన దైన శైలిలో వార్నింగ్ ఇచ్చింది. 'మీరు ఇది ఊహించవద్దు. ప్రస్తుతం థియేటర్‌లన్నీ హౌస్‌ఫుల్‌తో రన్ అవుతున్నాయి' అంటూ పేర్కొంది. అంటే 'లిటిల్ హార్ట్స్' ఓటీటీలోకి రావడానికి మరికొన్ని రోజులు ఆగాల్సిందేనన్నమాట.

# 'ఇట్లు మీ ఎదవ' టైటిల్ గ్లింప్స్




దర్శకుడు త్రినాథ్ కఠారి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సంజీవని ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఇట్లు మీ ఎదవ'. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను ప్రముఖ డైరెక్టర్ బుచ్చిబాబు సానా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమా విజయంవంతం అవ్వాలని చిత్రబృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సానా మాట్లాడుతూ "ఈ గ్లింప్స్ చూస్తుంటే చాలా ఆసక్తిగా ఫన్నీగా అనిపించింది. చిన్నప్పటి నుంచి జీవితంలో సెటిల్ అయ్యే వరకు ప్రతి అబ్బాయిని ఎవరైనా ఏదో ఒక సందర్భంలో 'ఎదవ' అని పిలుస్తూనే ఉంటారు. ఈ టైటిల్ చాలా కొత్తగా, యూత్‌ఫుల్‌గా ఉంది. త్రినాథ్ కఠారి ఈ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారు. ఈ చిత్రం తప్పకుండా యువ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. 'ఇట్లు మీ ఎదవ' చిత్ర యూనిట్‌కి నా తరపున ఆల్ ది బెస్ట్" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బళ్లారి శంకర్, హీరోయిన్ సాహితీ అవాంచ, నటులు తనికెళ్ళ భరణి, గోపరాజు రమణతో పాటు చిత్ర బృందం పాల్గొంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567